



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు] అమ్మబడును




సంప్రదించవలసిన నెంబర్లు

కె. అబెద్నేగో(రాజు బాబు ) : 9985998066
సిహెచ్. సురేష్ : 9959996243
RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 166 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 09 మార్చి 2026 | పేజీలు : 12 | వెల : 2/-





## 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు
# నేనే బ్రాండ్ అంబాసిడర్

- మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ
- మహిళా సంఘాలు రూపొందించిన 'స్వయం' ఉత్పత్తులే వాడాలి
- వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం
- వెలుగు 2.0 కిందకు సెర్ప్, మెప్మా సంస్థలు
- పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు చర్యలు
- స్వయం సహాయ సంఘాలకు రూ.10,100 కోట్ల మెగా చెక్కు అందజేసిన సీఎం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ ఏడాదిలో మరో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుడు చెప్పినట్టే ఏడాదిలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలు చేశామని, వచ్చే ఏడాదికి దేశంలో 6 లక్షల మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఉన్న రాష్ట్రం ఏపీనే మిగతా .. 2లో..



## బెంగాల్ ప్రభుత్వానికి
# ప్రజలే బుద్ధి చెబుతారు



### ప్రధాని నరేంద్ర మోదీ

**విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. టీఎంసీ (ఎవీజ)పై మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్ము బెంగాల్‌కు వెళ్తే సత్కరించడానికి బదులు..ఆమె పాల్గొనే కార్యక్రమానికి అక్కడి ప్రభుత్వం అనుమతివ్వలేదన్నారు. ఇటువంటి చర్యలతో మమత ప్రభుత్వం రాష్ట్రపతిని మాత్రమే కాకుండా భారత రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని అన్నారు. ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి దేశంలోని అత్యున్నత స్థానానికి ఎదిగారని మోదీ పేర్కొన్నారు. మురికి రాజకీయాలు చేసే తృణమూల్‌కు బెంగాల్ ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలో జరగనున్న మిగతా .. 2లో..

## బెంగాల్‌లో రాష్ట్రపతికి చేదు అనుభవం..
# స్పందించిన చంద్రబాబు, పవన్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రొటోకాల్ కల్పించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తన పర్యటనలో ఆ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని.. రాష్ట్రపతి పదవిని అవమానించేలా బెంగాల్ ప్రభుత్వం వ్యహరించడం బాధ కలిగించిందన్నారు. రాష్ట్రపతి పర్యటనలో చోటు చేసుకున్న మిగతా .. 2లో..

## జేడీ(యూ)లో చేరిన
# నీతీష్ కుమారుడు నిశాంత్



**పట్నా, విశ్వం వాయిస్ న్యూస్ :** బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ నేడు అధికారికంగా జేడీ(యూ)లో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో నిశాంత్ పార్టీలో చేరారు. ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్.. నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. అయితే ఈ కార్యక్రమానికి నీతీశ్ కుమార్ హాజరు కాకపోవడం గమనార్హం. పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ మిగతా .. 2లో..

## మహిళా రిటైర్ ఎస్ఐ మల్లేశ్వరి
# సేవలు అభినందనీయం

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లేశ్వరి ఇంటికి వెళ్లి అభినందించిన హోం మంత్రి
### ఇలాంటి సేవాభావం గల వ్యక్తులు పోలీస్ శాఖకు ఎంతో అవసరం..హోం మంత్రి అనిత



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ సిటీ మహిళా ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల రిటైర్ అయిన మల్లేశ్వరి సేవలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి అనిత ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత స్వయంగా ఆమె నివాసానికి వెళ్లి మల్లేశ్వరిని అభినందించారు. మల్లేశ్వరి భర్త కూడా పోలీస్ శాఖలోనే సేవలందిస్తూ 2024 ఎన్నికల సమయంలో విధులు నిర్వహించే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరమని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆ వ్యక్తిగత విషాదాన్ని అధిగమించి మల్లేశ్వరి మరింత సంకల్పంతో ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని అన్నారు. తన ఆసక్తితో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అందే కాంపెన్సేషన్ విభాగంలో చేరి, అనేక కుటుంబాలకు త్వరితగతిన పరిహారం అందేలా మల్లేశ్వరి అపారమైన కృషి చేసినట్లు మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా వెంటనే కాంపెన్సేషన్ అందేలా ఆమె నిరంతరం సేవలు అందించారని కొనియాడారు. మల్లేశ్వరి కృషి వల్లే ఆంధ్రప్రదేశ్ పోలీస్ కాంపెన్సేషన్ విభాగం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా, ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో మిగతా .. 2లో..

## విద్యార్థినులకు ఈవీ స్కూటీలు
# ఇవ్వాలనుకుంటున్నాం

### తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని అన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. "మహిళా జర్నలిస్టులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ఈ ప్రభుత్వం భావిస్తోంది. పోలీస్ సహా అవకాశం ఉన్న ప్రతి విభాగంలో మహిళ అధికారులకు బాధ్యతలు అప్పగిస్తున్నాం. మహిళల ఆర్థిక శక్తి పెరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది". "హైదరాబాద్‌లోని డీజిల్ బస్సులను 2026 డిసెంబర్‌లోపు మిగతా .. 2లో..

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై
# కేంద్రం సీరియస్

### వివరణ ఇవ్వాలని ఆదేశం



**విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ప్రొటోకాల్ ఉల్లంఘనకు సంబంధించి పూర్తి వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తికి కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ లేఖ రాశారు. అందులో కేంద్రం కొన్ని అంశాలను ప్రస్తావించింది.

రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఎందుకు హాజరు కాలేదు?

రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్ రూమ్‌లో నీళ్లు లేవు.

రాష్ట్రపతి కాన్వాయ్ వెళ్లే దారి చెత్తతో నిండిపోయింది.

డార్జిలింగ్ జిల్లా మేజిస్ట్రేట్, సిలిగుడి పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ.. వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయండి.

దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర ప్రభుత్వం మిగతా .. 2లో..

# ఒత్తిడి తగ్గించేందుకే..

### చమురు కొనుగోలుకు అనుమతిపై ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్‌తో యుద్ధం తీవ్రమైన వేళ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత శుద్ధి కర్మాగారాలకు అమెరికా తాత్కాలిక మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం వల్ల పశ్చిమాసియా, గల్ఫ్‌లో చమురు మిగతా .. 2లో..

# కల్తీపాల ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీపాల ఘటనకు సంబంధించి ఆదివారం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో వృద్ధురాలు మృతిచెందారు. నగరంలోని లాలాచెరువు ప్రాంతానికి చెందిన ఎస్.రామలక్ష్మి(73) గత నెల 16న కల్తీపాలు తాగడంతో అస్వస్థతకు గురై అదే రోజు మిగతా .. 2లో..

## జగన్‌ది
# లిక్కర్ మాఫియా

### ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**దేవరపల్లి, గోపాలపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డిజిటల్ పేమెంట్ లేకుండా నగదు పద్ధతిలో లిక్కర్ విక్రయించి మాఫియాకు తెరలేపిన ఏకైక సర్కారు జగన్‌మోహన్ రెడ్డిదేనని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరులో ఆదివారం ఆమె పర్యటించారు. గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ అంత విచ్చలవిడిగా మద్యం, డ్రగ్స్ రాష్ట్రంలో విక్రయించారు కాబట్టే అప్పట్లో మహిళలపై మిగతా .. 2లో..

## పేదల సంక్షేమమే
# కూటమి ప్రభుత్వ పరమావధి



### మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అద్దంకి, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదల సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల భరోసా కల్పిస్తోందన్నారు. వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బాపట్ల జిల్లా మిగతా .. 2లో..

## రాజమహేంద్రవరం ట్రాన్స్‌కో స్టోర్స్‌లో
# అగ్నిప్రమాదం



**బొమ్మూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం బొమ్మూరు ట్రాన్స్ కో స్టోర్స్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇప్పటికే వినియోగించి తీసుకొచ్చిన స్క్రాప్ మీటర్లు ఉంచిన చోట ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. సంఘటన స్థలికి చేరుకున్న 6 అగ్నిమాపక శకటాలు మంటలను మిగతా .. 2లో..

## గల్ఫ్‌లో ఉద్రిక్తతలు..
# స్వదేశానికి 52 వేల మంది భారతీయులు



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా, ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్ దేశాలపైనా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. దీంతో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న, యుద్ధ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారత పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఈ నెల మొదటి వారంలో గల్ఫ్ దేశాల నుంచి 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు విదేశాంగ శాఖ ప్రకటించింది. పశ్చిమాసియాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. "గల్ఫ్ రీజియన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి విమానాల రాకపోకలను పాక్షికంగా పునరుద్ధరించడంతో ఈ నెల 1 నుంచి 7 మధ్యలో 52 వేల మందికిపైగా మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ‘స్వయం’ బ్రాండ్ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్

అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటి నుంచి ఒక ఎంఎస్ఎంఈ ఉండాలని, అందులో 50 శాతం మహిళలే ఉండాలన్నది తన ఆకాంక్ష అని సీఎం అన్నారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి ర్యాంప్ వాక్ చేస్తూ మహిళలకు అభివాదం చేశారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి ‘స్వయం ఏపీ’ లోగోను ఆవిష్కరించారు. ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. 6,81,506 మంది మహిళలకు వివిధ విభాగాల నుంచి సబ్సిడీతో ఇచ్చే రూ.10,100 కోట్ల రుణాల మెగా చెక్కును అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు**

‘తెలుగింటి ఆడపడుచులకు, దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నా. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ఆరాధించి, పూజించిన చోట సంపదకు లోటు ఉండదు. ముఖ్యమంత్రిగానే కాదు..వ్యక్తిగతం గానూ ఆడబిడ్డలనూ అభిమానిస్తా. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి హక్కులు, న్యాయం, చర్యలు అనే కొత్త థీమ్‌ని ప్రవేశపెట్టారు. మహిళా హక్కులు కాపాడటం, చట్టపరంగా న్యాయం చేయడం, వారి ఉన్నతికి చర్యలు తీసుకోవడం ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేలా థీమ్‌ను తీసుకున్నాం. మంత్రివర్గంలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారు. దేశ అధ్యక్షురాలిగా ఒక గిరిజన మహిళ ఉన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మన ఆడ పడుచే. ఏటా బడ్జెట్‌ను సమర్థవంతంగా ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్ రూపకల్పనకు మారుపేరు మహిళలు. కుటుంబానికి వచ్చిన ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించే మన మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు. త్వరలో ఏపీ హైకోర్టుకు చీఫ్ జస్టిస్ కూడా మహిళే రాబోతున్నారు’ అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మహిళా సాధికారతకు బాటలు వేసింది ఎన్టీఆర్**

‘కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికే పనిచేస్తోంది. 2019-2024 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగి తీవ్రంగా నష్టపోయాం. పేదలకు న్యాయం చేయాలి, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తేవాలని కూటమిగా ఏర్పడ్డాం. మహిళలకు శక్తి సామర్థ్యాలను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మహిళల పేరుపైన మీద ఇంటి స్థలాలు, రుణాలు, సంక్షేమ పథకాలను ఇస్తున్నాం. మొదటగా ఆడబిడ్డలకు న్యాయం చేసింది ఎన్టీఆరే. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలా సమాన హక్కు ఇచ్చారు. విద్యలో మహిళలను ప్రోత్సహించేందుకు పద్మావతీ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దానికి కొనసాగింపుగా కళాశాలల్లో, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు దీనికి సిద్ధంగా ఉండాలి. మహిళకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెడితే కొందరు వ్యతిరేకించారు. అయినా ఆడబిడ్డలు పైకి రావాలనే ఉద్దేశంతో ముందుకెళ్లాను. మగవాళ్ల కంటే ఎక్కువ ఆదాయం మహిళలు ఆర్జిస్తున్నారు. 1997లో ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే ఆలోచించి ఆడపిల్లల సంరక్షణ పథకం తెచ్చి రూ.5 వేలు డిపాజిట్ చేశాం. స్కూల్‌కు వెళ్లే 8, 9,10 తరగతి విద్యార్థినులకు సైకిళు ఇచ్చి ప్రోత్సహించాను’ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**స్త్రీశక్తి ద్వారా ఇప్పటికి 50 కోట్ల బస్సు ప్రయాణాలు**

డ్వాక్రా, మెప్మా సంఘాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. . గృహ హింసపై డ్వాక్రా సంఘాల్లో చర్చ జరగాలి. ప్రతీ ఇంట్లో ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలది. ఎంతమంది బిడ్డలున్నా తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చి మహిళల్ని గౌరవించాం. స్త్రీశక్తి పథకంతో బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటికి 50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. దీపం పథకంతో మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు 3 సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తున్నాం. అమెరికా-ఇరాన్ యుద్ధం మన మార్కెట్లను ప్రభావితం చేస్తోంది. పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఓపెన్ మార్కెట్లో సిలిండర్ ధర పెరిగినా ఆడబిడ్డలకు ఉచితంగానే అందిస్తాం. గత ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పాం. ఇప్పటికి 1,12,686 మంది మహిళలు ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేశారు. డ్వాక్రా సభ్యులు, మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తారని, దీనివల్ల బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నాయి’ అని ముఖ్యమంత్రి తెలిపారు.

**స్వయం బ్రాండ్లకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అవుతా**

‘ప్రతీ ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని సంకల్పించాం. మన ఆడబిడ్డలు ఏదైనా మంచి పని కోసం సంకల్పం తీసుకున్నారంటే అది సాధించే వరకు వదలరు. ‘స్వయం ఏపీ బ్రాండ్’ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియోగించుకోవాలి. అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది ఉన్న డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది వినియోగించుకుంటారు. మన బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుంది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నేను తీసుకుంటాను. దేనికైనా బ్రాండ్, నాణ్యత చాలా ముఖ్యం. మంచి బ్రాండ్ ఉంటే తీసుకుంటారు. కావాల్సిన యంత్ర పరికరాలు ఇప్పించే బాధ్యత నాది. సొంత ఊర్లోనే కూర్చుని ఉత్పత్తులు తయారు చేసే బాధ్యత మహిళలది. మీ ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించే బాధ్యత తీసుకుంటాము. డ్వాక్రా మహిళల స్వయం బ్రాండ్లను ప్రమోట్ చేయడానికి నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. మహిళా పారిశ్రామికవేత్తలుగా నా భార్య, కోడలు సమర్థవంతంగా రాణిస్తున్నారు. హెరిటేజ్ నుంచి వస్తున్న సంపాదనతో నేను, లోకేష్ గౌరవంగా రాజకీయాలు చేస్తున్నాం. వారిలాగే ప్రతీ ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది నా ఆకాంక్ష. వెలుగు ప్రాజెక్టు కిందకు సెర్ప్, మెప్మాలను తీసుకొస్తాం’ అని సీఎం ప్రకటించారు.

**మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సురక్షితం**

‘మహిళల ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళల్ని శక్తివంతంగా తీర్చిదిద్దుతాం. మహిళా అభివృద్ధి కోసం ఓ బ్లూ ప్రింట్ రూపొందించాం. ప్రతీ ఇంటి నుంచి ఎంఎస్ఎంఈలు ఆవిష్కృతం కావాలి. అందులో 50 శాతం మంది మహిళలే ఉండాలన్నది నా కోరిక. మహిళా సంఘాలు, ఎంఎస్ఎంఈలు తయారు చేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన స్వయం బ్రాండ్‌ను ప్రతిష్టాత్మక బ్రాండ్‌గా తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడతాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకు పీ4 విధానం తీసుకొచ్చాం. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు. గత పాలనలో రాష్ట్రమంతా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారుచేశారు. మహిళలకు రక్షణ కరవైంది. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. గంజాయి బ్యాచ్‌కు మహిళలు బుద్ధి చెప్పాలి. ఆరోగ్యం విషయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలి. సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్లు వస్తున్నాయి. విరివిగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది’ అని సీఎం అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబమే అతి పెద్ద సంపద**

‘మనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. మన దేశానికి ఉమ్మడి కుటుంబాలే అతిపెద్ద సంపద. రేషన్, పెన్షన్, ఇంటి కోసం కుటుంబం విడిపోకూడదు. కుటుంబం వల్ల మనకు భద్రత వస్తుంది. పెద్ద వయసులో తల్లితండ్రులు ఒంటరిగా ఉండిపోతున్నారు. వృద్ధాప్య రేటు ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితి మారాలి. పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. అదనంగా పెన్షన్, కుటుంబాన్ని బట్టి డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 60 కేజీల వరకూ రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. 58 శాతం మంది ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారు. కొందరు అసలు వద్దనుకుంటున్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొచ్చాం. ఇద్దరు పిల్లలు ఉంటే మహిళలకే కాకుండా మగవారికి కూడా రెండు నెలల పాటు మెటర్నిటీ సెలవులిస్తాం. రాష్ట్రంలో ఆదాయం పెరగాలంటే అభివృద్ధి జరగాలి. అది సుపరిపాలనతోనే సాధ్యం’ అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మహిళలు భారీగా తరలి వచ్చారు.

బెంగాల్ ప్రభుత్వానికి

## ప్రజలే బుద్ధి చెబుతారు

బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించేది భాజపానేనని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగానే తప్పుడు ఆరోపణలు చేస్తోందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల్లో విజయం కోసం భాజపా దేశంలోని అత్యున్నత పదవిని దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి స్థానాన్ని తాము గౌరవిస్తామన్నారు. ఆ కార్యక్రమంలో ద్రౌపదీ ముర్ము పాల్గొంటారనే విషయంపై ఎటువంటి ముందస్తు సమాచారం లేదన్నారు.

బెంగాల్‌లో రాష్ట్రపతికి చేదు అనుభవం..

## స్పందించిన చంద్రబాబు, పవన్

పరిణామాలపై ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. “ఏ ప్రభుత్తమైనా రాష్ట్రపతి పట్ల అత్యంత గౌరవ, మర్యాదలతో మెలగాలి. రాజ్యాంగ సంస్థలు రాజకీయాలకు అతీతంగా ఉంటాయి. వాటి పవిత్రతను కాపాడుకోవడం సమష్టి విధి” అంటూ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా స్పందించారు. ఇది అత్యంత విచారకరమైన ఘటన అని పేర్కొన్నారు. “మన దేశంలో రాష్ట్రపతి పదవి అత్యున్నత రాజ్యాంగ హోదా కలిగి ఉంది. ఆ పదవికి ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవాన్ని ఇవ్వాలి. రాష్ట్రపతి పర్యటన సజావుగా సాగేలా చూడటం సంబంధిత యంత్రాంగం బాధ్యత” అని పేర్కొన్నారు.

జేడీ(యూ)లో చేరిన

## నీతీష్ కుమారుడు నిశాంత్

మాట్లాడుతూ..పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. బిహార్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యమన్నారు. తన తండ్రి నీతీశ్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని..దానిని స్వాగతిస్తున్నానని తెలిపారు.నీతీశ్ ఎగువసభకు వెళ్తుండడంతో బిహార్ ముఖ్యమంత్రి స్థానం భాజపాకు దక్కే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నిశాంత్ కుమార్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## జగన్‌ది లిక్కర్ మాఫియా

దాడులు పెరిగాయన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ మొదలుపెట్టిన జలయజ్ఞాన్ని కూడా జగన్ పూర్తి చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పదేళు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

మహిళా రిటైర్ ఎస్ఐ మల్లేశ్వరి

## సేవలు అభినందనీయం

నిలిచిందని మంత్రి అనిత వెల్లడించారు. రిటైర్ అయిన తర్వాత కూడా అదే సేవాభావంతో ప్రజలకు సహాయం చేస్తూ ఉండటం నిజంగా గొప్ప విషయమని ఆమె అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లేశ్వరి కుటుంబ సభ్యులను స్వయంగా కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మంత్రి అనిత తెలిపారు. పోలీస్ శాఖకు మల్లేశ్వరి ఒక ఆదర్శమని, ఇలాంటి సేవాభావం గల వ్యక్తులు పోలీస్ శాఖకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి అందించిన సేవలకు హోం మంత్రి అనిత మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

## విద్యార్థినులకు ఈవీ స్కూటీలు ఇవ్వాలనుకున్నాం

జిల్లాలకు తరలిస్తాం. హైదరాబాద్‌లో వంద శాతం ఈవీ బస్సులను తెస్తున్నాం. డిసెంబర్ 9లోపు నగరంలో డీజిల్ బస్సులు ఉండవు. హైదరాబాద్‌లో ఏసీ ఈవీ బస్సులు తెస్తాం. కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు ఈవీ స్కూటీలు ఇవ్వాలనుకుంటున్నాం” అని సీఎం అన్నారు.

**గాంధీ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు**

“గాంధీ విగ్రహ నిర్మాణానికి రూ.500 కోట్లు అవుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు అవుతుంది. గాంధీ విగ్రహం వద్ద విజ్ఞాన మందిరానికి రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, దోమలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే అడ్డుపడుతున్నారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా.. తొలగింపులు వద్దంటున్నారో స్పష్టత ఇవ్వండి. నష్టపరిహారం ఇచ్చే బఫర్ జోన్‌లోని ఇళ్లను తొలగిస్తాం. నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై కేంద్రం సీరియస్

సమయం ఇచ్చింది.

**బెంగాల్‌లో రాష్ట్రపతికి చేదు అనుభవం**

అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్రపతి ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్ వెళ్లారు. అయితే ఆ సదస్సుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో.. చివరి నిమిషంలో మరోచోటికి మార్చారు. దీంతో కొద్దిమంది ప్రతినిధులు మాత్రమే అక్కడికి వచ్చారు. ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్రపతిని స్వాగతించేందుకు సీఎం, మంత్రులు రావాల్సి ఉండగా రాలేదు. దీనిపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులు దాటిందంటూ ప్రధాని నరేంద్ర మోదీ (గ్రావీ వీశీఎఖ) ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

## ఒత్తిడి తగ్గించేందుకే..

సరఫరా మార్గాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రపంచ దేశాల్లోని ఇంధన మార్కెట్లపై ఒత్తిడి తగ్గించడానికి భారత్‌కు అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే సముద్రంలో ఇప్పటికే ఉన్న రష్యా ముడి చమురును కొనుగోలు చేయడానికి భారత్‌కు 30 రోజుల మినహాయింపు ఇచ్చామని ట్రంప్ వివరించారు. దీనివల్ల రష్యాకు ఆర్థికంగా ఎటువంటి ప్రయోజనం చేకూరదన్నారు. భారత్ తమకు ముఖ్యమైన భాగస్వామి అని పేర్కొన్నారు. ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి అదనపు చర్యల గురించి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత మేరకు ఒత్తిడి తగ్గించే విషయం గురించి మాత్రమే తాను ఆలోచిస్తున్నానని అన్నారు. ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ ప్రపంచ సరఫరా బలంగా ఉందని పేర్కొన్నారు. అమెరికా వద్ద అపారమైన చమురు నిల్వలు ఉన్నాయన్నారు

## కల్తీపాల ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

సాయంత్రం ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. కిడ్నీలు దెబ్బతినడంతో వెంటిలేటర్‌పై ఉంచి డయాలసిస్ చేసినా.. ఫలితం లేకపోయింది. ఈ ఘటనలో ఈ నెల 7వ తేదీ వరకు 11 మంది మృతిచెందగా రామలక్ష్మి మృతితో ఆ సంఖ్య 12కి చేరింది.

గల్ఫ్‌లో ఉద్రిక్తతలు..

## స్వదేశానికి 52 వేల మంది భారతీయులు

భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో సుమారు 32 వేల మంది భారత విమానాల్లో ప్రయాణించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. విమాన కార్యకలాపాలు ఇంకా అందుబాటులోకి రాని దేశాల్లో ఉన్న భారత పౌరులు.. స్థానిక రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను సంప్రదించాలి” అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. విదేశాల్లోని భారత పౌరుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, సాయం అవసరమైన వారందరికీ అండగా నిలిచేందుకు స్థానిక ప్రభుత్వాలతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉన్న భారత పౌరులు.. స్థానిక అధికారుల మార్గదర్శకాలను, అక్కడి భారత దౌత్య కార్యాలయాలు జారీ చేసే సలహాలను పాటించాలని విదేశాంగ శాఖ సూచించింది. ఇప్పటికే అవసరమైన అడ్వైజరీలను స్థానిక భారత ఎంబసీ, కాన్సులేట్ జారీ చేశాయని తెలిపింది. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపింది. అదే విధంగా విదేశాంగ శాఖ కార్యాలయంలో ఓ ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

సంప్రదించాల్సిన నంబర్లు : 1800118797 (టోల్ ఫ్రీ), 91 11 2301 2113, 91 11 2301 4104, 91 11 2301 7905.

రాజమహేంద్రవరం ట్రాన్స్‌కో స్టోర్స్‌లో

## అగ్నిప్రమాదం

అదుపు చేస్తున్నాయి. రాజమహేంద్రవరం ట్రాన్స్‌కో ఎస్ఈ తిలక్ ఘటనాస్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మొత్తానికి ఇక్కడి నుంచే విద్యుత్ సరఫరా అవుతుంది.

పేదల సంక్షేమమే

## కూటమి ప్రభుత్వ పరమావధి

అద్దంకిలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

**మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: డీఎస్‌బీవీ స్వామి**

మరోవైపు ఒంగోలులో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి డీఎస్‌బీవీ స్వామి పాల్గొన్నారు. మహిళా సాధికారత, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలకు దేశంలోనే అత్యంత సురక్షిత నగరంగా విశాఖ నిలవడం గర్వకారణమన్నారు.

## మహిళల అభ్యున్నతికి అందరూ కలిసి కృషి చేయాలి

**మంజీరా యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం ఘనంగా**



బొమ్మూరు, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం బొమ్మూరు గ్రామం వెంకటగిరి కొండ మీద మంజీరా భవన్ దగ్గర మంజీరా యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళల అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా కృషి పనిచేయాలని మంజీరా సేవా సమితి మహిళా సభ్యులు అన్నారు. ముందుగా కేక్ కట్ చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు రాబోయే రోజుల్లో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఎత్తున నిర్వహిస్తానని సంఘ సభ్యులు తెలియజేశారు.

## విద్యా వికాసానికి కొత్త అడుగు

**గుబ్బల సత్యనారాయణ మూర్తి మెమోరియల్ ఎస్‌టియు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం : ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**

విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి



అల్లవరం మండలంలోని సత్య కస్తూరి కళ్యాణ మండపంలో ఆదివారం గుబ్బల సత్యనారాయణ మూర్తి మెమోరియల్ ఎస్ టి యు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఘనంగా ప్రారంభమైంది. విద్యా సేవలను లక్ష్యంగా పెట్టుకుని ఏర్పాటైన ఈ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హాజరై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత గుబ్బల సత్యనారాయణ మూర్తి స్మారకార్థంగా ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ సమాజానికి ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తును వెలిగించడంలో ఈ ట్రస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనం అని, విద్య ద్వారా మాత్రమే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, వారికి అవసరమైన ప్రోత్సాహం మరియు ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఇలాంటి చారిటబుల్ ట్రస్టులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యా రంగంలో సేవా కార్యక్రమాలు చేపట్టే సంస్థలు సమాజ నిర్మాణంలో ముఖ్యమైన భాగస్వాములని, గుబ్బల సత్యనారాయణ మూర్తి మెమోరియల్ ఎస్‌టియు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమాలు భవిష్యత్తులో మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుపేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విద్యా సహాయం, మార్గదర్శక కార్యక్రమాలు అందించడం ద్వారా విద్యా వికాసానికి ట్రస్ట్ దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి తమ వంతు సహకారం ఎప్పటికీ కొనసాగుతుందని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ట్రస్ట్ స్థాపన ద్వారా విద్యా సేవలను మరింత విస్తరించాలని నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు.

## ఎడిటర్ వాయిస్

# వీడిన కల్తీ పాల మిస్టరీ...

# 10 మంది ప్రాణాలు తీసని ఎం-సీల్

రాజమండ్రి కల్తీ పాల మిస్టరీ వీడింది. పది మంది ప్రాణాలు తీసిన ఈ ఉదంతం వెనుక అసలు లోగుట్టు ఏమిటన్న విషయాన్ని వెల్లడించే తాజాగా రిపోర్టు విడుదలైంది. కల్తీ పాల మరణాలపై ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టులో సంచలన అంశాలు ఉన్నాయి. ఈ కేసులో మరణించిన వారిలో ఐదుగురికి సంబంధించిన రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చూస్తే.. అసలు కారణం ఇట్టే అర్థమవుతుంది పాల వ్యాపారి కక్కుర్తికి పది మంది బలి కావటమే కాదు.. పలువురు అనారోగ్యానికి గురైన పరిస్థితి. ఇంతకూ అసలేం జరిగిందన్న విషయంలోకి వెళితే.. వరలక్ష్మి పాల కేంద్రాన్ని గణేశ్వరరావు నిర్వహిస్తున్నారు. పాలను సహజంగానే ఫ్రీజర్ లో నిల్వ ఉంచటం తెలిసిందే. అయితే.. ఈ ఫ్రీజర్ లీక్ అయ్యింది. దాన్ని సరైన పద్ధతిలో మూసి వేయాల్సి ఉంది. కక్కుర్తితో ఎం-సీల్ ను అతికించాడు. దీంతో లీక్ కారణంగా విడుదలయ్యే రసాయనాలు పాలల్లో కలిసేవి. ఈ కారణంగా ఫిబ్రవరి 15 నుంచి పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నట్లు వినియోగదారులు ఫిర్యాదులు చేశారు.

అయినప్పటికీ గణేశ్వరరావు పట్టించుకోలేదు. ఈ నిర్లక్ష్యమే పది మంది ప్రాణాలు పోయేందుకు కారణమైంది. ఫ్రీజర్ లీక్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నా.. ఈ విషాద ఉదంతం చోటు చేసుకునేది కాదు. పాల కల్తీ విపరిణామాలతో పాల కేంద్రంలోని ఫ్రీజర్ తో పాటు ఇతర పదార్థాలను సైతం ల్యాబ్ కు పంపారు. వీటిని పరిశీలించిన అధికారులు అసలు లోపాన్ని గుర్తించారు. కల్తీ పాలు తాగిన వారిలో 20 మంది అస్వస్థతకు గురైతే.. పది మంది మరణించగా.. మరో పది మంది ఆసుపత్రిలో ఇప్పటికి చికిత్స పొందుతున్నారు. ఈ దారుణానికి కారణమైన గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఇప్పటివరకు అతడిపై తొమ్మిది కేసులు నమోదయ్యాయి. పాలలో ఇథైలిన్ గ్లైకాల్ అనే విషపూరిత కెమికల్ కలిసినట్లుగా నిర్ధారించారు. ఈ కల్తీ పాలను తాగటంతో బాధితుల్లో పలువురికి కిడ్నీలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీంతో.. వారు మరణించారు. ఫ్రీజర్ లీక్ అయిన వేళ.. దాన్ని సరైన పద్ధతిలో మూసి ఉంటే ఇంత దారుణం చోటు చేసుకునేది కాదు. ఎం-సీల్‌తో లీక్ ను పరిష్కరించొచ్చన్న కక్కుర్తి దారుణ విషాదానికి కారణమైందని చెప్పాలి.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## కామారెడ్డి పట్టణంలో దారుణం

### పెంచలేక కుమార్తెల్ని చెరువులోకి తోసేసిన తండ్రి - ఇద్దరి మృతి.. మరొకరి గల్లంతు




**కామారెడ్డి, విశ్వం వాయిస్ న్యూస్ :** కామారెడ్డి పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. పెంచలేక ఓ తండ్రి తన కుమార్తెలను చెరువులోకి తోసేశాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణం ఆర్బీ నగర్‌కు చెందిన ఇస్మాయిల్, షబీనా దంపతులకు షీఫత్(8), ఆయత్(7), మరియం(5) కుమార్తెలు. అతడు ఆటో నడిపిస్తుండగా.. భార్య కూలి పనులకు వెళ్తోంది. షబీనా పనికి వెళ్లి వచ్చాక పిల్లలు కనిపించకపోవడంతో ఆమె పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం మధ్యాహ్నం ఫిర్యాదు చేశారు. పోలీసులు 3 బృందాలుగా విడిపోయి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఇస్మాయిల్‌ను ప్రశ్నించడంతో తాను పిల్లలకు దోశ తినిపించేందుకని హోటల్‌కు తీసుకెళ్లానని చెప్పాడు. అనంతరం ఆటో గిరాకీ రావడంతో వారిని ఇంటికి వెళ్లమని చెప్పి.. తాను వెళ్లిపోయినట్లు వివరించాడు. సీసీ కెమెరా ఫుటేజీకి, ఇస్మాయిల్ సమాధానాలకు పొంతన లేకపోవడంతో పోలీసులు మరోసారి గట్టిగా ప్రశ్నించారు. దాంతో తానే పిల్లలను పెద్దచెరువులోకి తోసేశానని చెప్పాడు. ముందుగా రెండో కుమార్తెను చేతులు పట్టుకొని నీటిలోకి తోసేశానని, తర్వాత మూడో కుమార్తెను, చివరగా పెద్ద కుమార్తెను నీటిలోకి నెట్టానని వివరించాడు. వారంతా చనిపోయారని నిర్ధారించుకోడానికి అరగంట పాటు అక్కడే ఉన్నట్లు తెలిపాడు. రూ.5 లక్షలకు పైగా అప్పులు ఉండడంతోనే వారిని చంపానని, తానూ ఆత్మహత్య చేసుకుందామనుకున్నానని చెప్పాడు. శనివారం రాత్రి పోలీసులు రెండో కుమార్తె, మూడో కుమార్తె మృతదేహాల్ని వెలికితీశారు. పెద్ద కుమార్తె కోసం గాలిస్తున్నారు.

## అనకాపల్లి జిల్లాలో భారీ చోరీ.. 65 తులాల బంగారం అపహరణ



**చోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గోవాడలో భారీ చోరీ జరిగింది. బీఎన్ రోడ్డు పక్కనే ఉన్న సుజాత అనే మహిళ ఇంట్లో 65 తులాల బంగారం, కొంత నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. నగదుతో కలిపి చోరీకి గురైన సొత్తు విలువ రూ.1.5 కోట్లు ఉంటుందని అంచనా. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ తనిఖీలు చేపట్టింది.

## హాస్టల్‌లో నిద్రిస్తున్న విద్యార్థులపై దాడి.. ఒకరి మృతి

**బళ్లారి, విశ్వం వాయిస్ న్యూస్ :** కర్ణాటకలోని బళ్లారిలో దారుణం చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ గురుకుల పాఠశాల హాస్టల్‌లో నిద్రిస్తున్న తోటి విద్యార్థులపై పదో తరగతి విద్యార్థి ఒకరు కత్తి, రాడ్లతో దాడికి దిగాడు. అడ్డుకున్న వార్డెన్, సెక్యూరిటీ సిబ్బందిపై కూడా దాడి చేశాడు. ఈ ఘటనలో ఓ విద్యార్థి మృతి చెందగా, ఆరుగురికి గాయాలు అయ్యాయి. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. హత్యకు గురైన బాలుడిని ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థిగా గుర్తించారు. ఘటన జరిగిన వెంటనే జిల్లా పోలీస్ అధికారి డాక్టర్ డి.సుమన్ పెన్నేకర్ పాఠశాలను పరిశీలించారు. అనంతరం చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## తనిఖీ చేస్తుంటే.. తుపాకీతో కాల్చాడు

### ఫైర్ఓపెన్ కాకపోవడంతో తప్పిన ప్రాణాపాయం - విజయవాడలో ఘటన



**కృష్ణలంక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి, మాదకద్రవ్యాల రహితంగా మార్చడమే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో ఓ యువకుడు పోలీసుపైకి తుపాకీతో కాల్చాడు. సమయానికి అది పేలకపోవడంతో ఎవరికీ ఏమీ కాలేదు. విజయవాడలోని కృష్ణలంక పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం ఉదయం పోలీసులు, ఈగల్ అధికారులు 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా తనిఖీలు చేపట్టారు. పండిట్ నెహ్రూ బస్టాండు బయట ఉన్న బాలాజీ షిర్డీ హోటల్‌లోని డార్మిటరీ రూమ్ నం:9లో కానిస్టేబుల్ విజయసారథి నాయక్ తనిఖీలకు వెళ్లారు. ఆ గదిలోకి అప్పటికే దిగిన తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన కనకం మురళి బ్యాగ్‌లు సోదా చేస్తుండగా.. మురళి మరో సంచిలోంచి నాటు తుపాకీ తీసి పోలీసుపైకి గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కాడు. కానీ, తుపాకీ లాక్ తీయలేకపోవడం, సాంకేతిక లోపంతో ఫైర్ ఓపెన్ కాలేదు. దీంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయేందుకు చూశాడు. పోలీసులు అతడిని వెంబడించి, చివరికి రోడ్డు పక్కన పట్టుకున్నారు.

**బిహార్‌లో రూ.25వేలకు కొనుగోలు.. :** ఎనిమిదో తరగతి వరకు చదువుకున్న మురళి.. సినీ పరిశ్రమలో కార్పెంటర్‌గా పనిచేస్తూ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. గుంటూరు జిల్లా గోరంట్లలో జరుగుతున్న గుడారాల పండగకు వెళ్లేందుకు 5న విజయవాడకు వచ్చి బాలాజీ హోటల్‌లో దిగాడు. ఊళ్లో స్నేహితులతో గొడవ జరగడంతో వాళ్ల నుంచి రక్షణకు తుపాకీ కొనుగోలు చేసినట్లు విచారణలో చెప్పినట్లు విజయవాడ తూర్పు మండల డీసీపీ కృష్ణకాంత్ తెలిపారు. రైలులో పరిచయమైన బిహార్‌కు చెందిన వ్యక్తి ఇచ్చిన సమాచారంతో పట్నా వెళ్లి రూ.25వేలతో నాటు తుపాకీ, 5 రౌండ్ల బుల్లెట్లు కొన్నట్లు వెల్లడించారు.

## డబ్బు ఏం చేశావన్నందుకు తల్లి హత్య

### జల్సాలకు అలవాటుపడ్డ కుమారుడి ఘాతుకం
### కరీంనగర్ జిల్లా రామడుగులో దారుణం




**రామడుగు, విశ్వం వాయిస్ న్యూస్ :** జల్సాలకు అలవాటు పడిన కుమారుడు బ్యాంకులోని రూ.9 లక్షలు ఖర్చు చేయగా దాని గురించి ప్రశ్నించిందని కన్నతల్లిని హత్య చేశాడు. ఈ దారుణ ఘటన కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో జరిగింది. రెండు రోజులుగా పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ గ్రామీణ ఏసీపీ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... రామడుగుకు చెందిన ఈరెల్ల కొమురయ్య, గౌరమ్మ(55) దంపతులకు మహేశ్, అనిల్(26) కుమారులు. పెద్ద కుమారుడు మహేశ్ ఉపాధి నిమిత్తం ఐదేళ్ల కిందట సింగపూర్‌కు వెళ్లాడు. అక్కడి నుంచి రూ.5 లక్షలు తండ్రి కొమురయ్య ఖాతాకు పంపాడు. అప్పటికే తండ్రి ఖాతాలో మరో రూ.4 లక్షలు ఉన్నాయి. మార్చి 8న మహేశ్ పెళ్లి జరగాల్సి ఉండగా ఫిబ్రవరి 22న స్వదేశానికి వచ్చాడు. ఏ పనీచేయకుండా ఖాళీగా ఉంటూ జల్సాలకు అలవాటు పడ్డ చిన్న కుమారుడు అనిల్.. తండ్రి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సంతకాలు చేయించుకొని బ్యాంకులోని రూ.9 లక్షలు డ్రా చేసుకొని సొంతానికి వాడుకున్నాడు. పెద్దకుమారుడు తండ్రిని తీసుకొని బ్యాంకుకు వెళ్లగా ఈ విషయం బయటపడింది. దీంతోపాటు ఇంట్లో ఉండే 25 గ్రాముల బంగారు బ్రేస్‌లెట్, ఉంగరాలు లేకపోవడంతో ఈ నెల 3న అనిల్‌ను నిలదీసి.. జల్సాలకు ఖర్చుచేసినట్లు గుర్తించారు. ఈ నెల 5న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తల్లి గౌరమ్మ ఆ డబ్బులు ఏం చేశావని అనిల్‌ను నిలదీసింది. అనంతరం ఆమె ఇంట్లో నిద్రిస్తుండగా అనిల్ కత్తితో గొంతు కోసి పారిపోయాడు. పెద్ద కుమారుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం నిందితుడిని రామడుగు శివారు కాలువ వద్ద అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## ఎండీఎంఏ డ్రగ్స్ తయారీ కేసు.. నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లో ఎండీఎంఏ డ్రగ్స్ తయారీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆగ్రాలోని ఖండౌలికి చెందిన మనోజ్‌కుమార్‌ను తెలంగాణ ఈగల్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు వచ్చి డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. 10 కిలోల మెఫిడ్రిన్ తయారు చేసినట్లు ఈగల్ బృందం గుర్తించింది. తయారు చేసిన డ్రగ్స్‌ను రాజస్థాన్‌లోని దౌసా వద్ద మనీశ్ అనే వ్యక్తికి అప్పగించినట్లు పోలీసులు నిర్ధరించారు. డ్రగ్స్ తయారు చేస్తున్న గదిలో భారీగా రసాయనాలు, పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

### గజ్వేల్ తహసీల్దార్

## అక్రమ ఆస్తులు రూ.4 కోట్లు

### అరెస్టు చేసిన అనిశా అధికారులు



**కరీంనగర్ కొత్తపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల తహసీల్దార్ అక్రమ సంపాదన బట్టబయలైంది. ఆదాయానికి మించి అక్రమంగా రూ.కోట్లు సంపాదించినట్లు అవినీతి నిరోధకశాఖ అధికారులు తేల్చారు. అనిశా డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపిన ప్రకారం... గజ్వేల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రవణ్‌కుమార్ చట్టవిరుద్ధమైన మార్గాల్లో ఆస్తులను సంపాదించారనే ఆరోపణలపై అనిశా డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. కరీంనగర్‌లోని శ్రవణ్‌కుమార్ ఇంటితోపాటు మరో ఇద్దరు బంధువుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో మొత్తంగా సుమారు రూ.4 కోట్ల విలువైన స్థిర, చరాస్తులను గుర్తించారు. వాటిలో రూ.2,47,33,540 విలువైన స్థిరాస్తులు, రెండు బైక్‌లు, రూ.30,00,000 విలువైన కార్లు, రూ.4,20,000 విలువైన బంగారు ఆభరణాలు, రూ.15,66,000 విలువైన గృహోపకరణాలు, రూ.11,90,000 నగదు ఉన్నాయి. ఆదాయ వనరులకు మించి ఆస్తులు కలిగి ఉన్నారని ఆయనపై కేసు నమోదు చేశారు. శ్రవణ్‌కుమార్‌ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

## మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలాధారం

### మహిళా దినోత్సవ వేడుకల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు శక్తి స్వరూపాలని, సృష్టికి మూలం మహిళలేనని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన డిఎల్ డిఓ రాజేశ్వరరావు,అనపర్తి తెదేపా ఇంచార్జ్ ఆకుల రామకృష్ణ, యువ నాయకులు బండారు సంజీవ్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా సమావేశానికి వచ్చినవారందరికీ ఎమ్మెల్యే, నాయకులు సాదరంగా ఆహ్వానం పలికారు. మహిళా రైతులు ఏర్పాటు చేసిన సేంద్రియ ఉత్పత్తులను ఎమ్మెల్యే పరిశీలించారు. చిన్నారులతో ఎమ్మెల్యే బండారు ఆత్మీయంగా సంభాషించారు.వారి భవిష్యత్తు ఆలోచనలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతూ విజయపథంలో నడుస్తున్న 10 మంది మహిళలకు సత్కారం నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళా ఇన్ఫ్లుయెన్సర్లతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించుకోవడమే మహిళా దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. పని గంటలు, వేతనాలపై మహిళా వస్త్ర కార్మికులు 1908లో న్యూయార్క్ వీధుల్లో మొదలు పెట్టిన ప్రదర్శన ఆ తర్వాత మహిళా విప్లవానికి దారితీసిందని, ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించిందని తెలిపారు. భారతీయ సంప్రదాయంలో మహిళలకు మొదటి నుంచి సముచిత స్థానం ఉందన్నారు. స్వాతంత్ర పోరాటంలో సైతం ఝాన్సీ లక్ష్మీబాయి, దుర్గాబాయి దేశ్ ముఖ్, సరోజినీ నాయుడు వంటి ఎంతోమంది మహిళలు పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ ఏడాది మహిళా దినోత్సవం సందేశంగా ఒకరికి ఒకరు తోడుగా నిలబడటం అనే సందేశాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారని,మహిళలంతా ఐక్యమత్యంతో ముందుకు సాగినప్పుడు సమాజం పురోభివృద్ధి చెందుతుందని దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో నియోజకవర్గ నాలుగు మండలాలకు సంబందించిన ఎస్హెచ్జీ బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి, ఉన్నతి సంబంధించిన మెగా చెక్కును వారికి అందజేశారు. మీవీజు ద్వారా మహిళలు వివిధ వృత్తి వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు రావాలని. ఈ ఏడాదిలోనే 100 మంది మహిళా మణులు తో వ్యాపారాలు పెట్టుకునేందుకు ప్రోత్సాహకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని. దీనిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకుని వారి వారి వృత్తి నైపుణ్యాలను వ్యాపారాలకు తీసుకునే విధంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అనంతరం సమావేశానికి వచ్చిన మహిళామణులందరికీ ఎమ్మెల్యే బండారు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. స్వయంగా ఎమ్మెల్యే భోజనాలు వడ్డించారు.

## వైభవంగా ప్రపంచ తెలుగు మహాసభలు

### కిమ్స్ చైర్మన్ చైతన్య రాజుకు అమలాపురం ప్రెస్‌క్లబ్ అభినందనలు



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అంబేద్కర్ కోనసీమ జిల్లా సాహిత్య సాంస్కృతిక వైభవానికి నిలయంగా నిలిచేలా ప్రపంచ తెలుగు మహాసభలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. వైనతేయ నది తీరాన పచ్చని పంట పొలాలు, ప్రకృతి సోయగాల నడుమ కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు ఆధ్వర్యంలో ఈ మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రకృతి అందాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం తెలుగు భాషా సాహిత్యానికి ఒక ప్రత్యేక వేడుకగా నిలిచింది. ఈ మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుండి కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, మేధావులు, పత్రికా సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేశారు. తెలుగు భాషాభివృద్ధి, సాహిత్య పరిరక్షణ, సంస్కృతి పరంపరల పరిరక్షణ వంటి అంశాలపై పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తెలుగు భాష గొప్పతనం, తెలుగు సాహిత్య సంపదను ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరాన్ని కూడా వారు ప్రస్తావించారు. ప్రత్యేకంగా ఈ మహాసభలను అత్యంత వైభవంగా నిర్వహించిన కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు పాత్రను పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలుగు భాషకు విశేష సేవలు అందిస్తూ సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న చైతన్య రాజు నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలు కోనసీమకు గౌరవాన్ని తీసుకువచ్చాయని తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం అని పేర్కొన్నారు. అనంతరం అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణతో పాటు సభ్యులు కలిసి కిమ్స్ చైర్మన్ చైతన్య రాజును ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ కోనసీమ జిల్లా సాహిత్య రంగంలో మరో మైలురాయిని నమోదు చేసుకున్నట్లు పలువురు అభిప్రాయపడ్డారు. తెలుగు భాషా సంస్కృతికి అంకితభావంతో పనిచేస్తున్న చైతన్య రాజు వంటి వ్యక్తులు ఉన్నంతకాలం తెలుగు సాహిత్యం మరింత అభివృద్ధి చెందుతుందని సాహితీవేత్తలు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గ ప్రధాన కేంద్రం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి మరియు భద్రత కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.10,190.74 కోట్లతో 67,27,164 మంది మహిళలకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అలాగే దీపం పథకం ద్వారా రూ.2,963 కోట్లతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతోందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం 1.08 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా డి ఎస్ సి ద్వారా 7,955 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే 993 మంది మహిళా కానిస్టేబుళ్లను నియమించామని వివరించారు. అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూ.38,000 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి గారు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక మహిళా జాబ్ మేళాలో 64 మంది ఎంపిక

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టిఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం టౌన్ హాల్ లో నిర్వహించిన మహిళల జాబ్ మేళాలో వివిధ కంపెనీలకు 64 మంది ఎంపికయ్యారు. టాటా ఎలక్ట్రానిక్ కంపెనీ కు 16 మంది,ఫాక్స్ అండ్ కంపెనీకి 3, క్రోమ్ స్టోర్స్ నందు 3, మదర్ సన్ సుమీ కంపెనీకి 12 మంది, టీసీఎల్ కంపెనీకి 30 మంది మొత్తం 64 మంది మహిళలు వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. కంపెనీ ప్రతినిధులు టాటా ఎలక్ట్రానిక్స్ నుంచి శాస్త్రి, టి సి ఎల్ కంపెనీ నుంచి ఆనంద్, మదర్ సన్ కంపెనీ నుంచి మురుగన్, ఫాక్స్ కాన్ కంపెనీ నుంచి వికాస ప్రతినిధి పవన్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురుచూసే వారు రామచంద్రపురంలో ఉన్న ఉపాధి కార్యాలయంలో తమ అప్లికేషన్ అందిస్తే వారి అర్హతను బట్టి అవకాశాలు లభించాక వారికే నేరుగా ఉద్యోగ అవకాశాల గురించి తెలియజేస్తామని ఇక ప్రతివారం స్థానిక ఉద్యోగాల మీద ఎక్కువ దృష్టి పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ కుమార్ లు పాల్గొన్నారు. వీరందరికీ ఎంపికైన అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం, 09 మార్చి 2026




www.viswamvoice.com

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో

## కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే శిరీష

### యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు - పట్టు, పత్తి/నూలు చేనేత శిక్షణకు శ్రీకారం



**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నిరుద్యోగులకు శిక్షణతో కూడిన జీవనోపాధి కల్పించటంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. కూనవరం మండలం పైడిగూడెం గ్రామంలో ఐటిడిఎ-చింతూరు ఆధ్వర్యంలో పట్టు మరియు పత్తి/నూలు ద్వారా చేనేత వస్త్రాల తయారీ శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచేసిన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధితో ఉందన్నారు. నిరుద్యోగులకు మంచి తర్ఫీదు కల్పించి వారి జీవనోపాదులు మెరుగు పరుచుకోవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా కూనవరం మండలానికి ఈ ప్రత్యేక ప్రాజెక్ట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. దీనిలో ముఖ్యంగా పట్టు మరియు పత్తి నూలు దారాలతో వస్త్రాలు తయారీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిలో 6 బ్యాచ్లుగా ప్రతీ బ్యాచ్ కి 30 మంది చొప్పున రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా 180 మంది నిరుద్యోగులకు చేనేత విధానము పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇక్కడ ఈ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వర రామచంద్రపురం ఆర్ & ఆర్ లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చాలా మట్టుకు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టిలో పెట్టాలని సూచించారు. ఏ ఒక్క లబ్ధిదారునకు ఎలాంటి నష్టం ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

**కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను**

కార్యకర్తల ప్రతీకష్టంలో అండగా ఉంటానని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. ఇటీవలకాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా మండల పార్టీ ఉపాధ్యక్షులు చెలికాని ఉమా మహేశ్వరరావుని ఆమె ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని నింపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలపాలని సూచించారు.

**మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసిన కూటమి శ్రేణులు**

మహిళా సాధికారతకు మహిళల హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది తెదేపా పార్టీనే అని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. కూనవరం మండలంలో ఆదివారం పర్యటించిన ఆమెకు అడుగడుగున ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె చే కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మహిళా లోకాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు ఎక్కువ అవకాశాలు కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కేక్ ఒకటికి ఒకరు తినిపించుకున్నారు. అందరూసంతోషంగా ఉండాలని ఆకర్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు, బొర్రా నరేష్ కుమార్, గణేశుల రంజిత్, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, మడకం చిన్ని, ఇంటి భాస్కరరావు, దాసరి నాగేశ్వరరావు, ఎం.నాగరాజు, వెంకటేశ్వరరావు, బి.భాస్కర రావు, బీజేపీ ప్రతినిధి నోముల రామారావు, కరక పవన్ కుమార్, జనసేన నాయకులు హేమంత్, నరేంద్ర, బీరక ప్రకాశరావు, చింతూరు ఐటిడిఎ ఏపిఓ రామతులసి, తహసిల్దార్ ధర్మేంద్ర , ఈఓపిఆర్డి జగన్నాథం, వెలుగు ఏపిఓ రాధ అపర్ణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, తెదేపా సీనియర్ నాయకులు బీరక సూర్య ప్రకాష్, పాయం రామారావు, సవలం రాజేంద్ర ప్రసాద్, బాచినేని శ్రీకాంత్, స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేశవరంలో గుర్తు తెలియని మృతదేహం



**మండపేట మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలంలోని కేశవరంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తించినట్టు రూరల్ ఎస్సై కిషోర్ తెలిపారు. గనిపోతురాజు ఆలయం ఎదురుగా గల పొలంలో మృతదేహం ఉన్నట్టు ఆదివారం వీఆర్ఓ ఇచ్చిన సమాచారంపై పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు నీలం రంగు నెక్ టీ షర్ట్, నలుపు రంగు షార్ట్ ధరించి ఉన్నాడని, గుర్తించలేని స్థితిలో శరీరం పూర్తిగా కుళ్లిపోయి పురుగులు పట్టి ఉన్నట్టు ఎస్ఐ తెలిపారు. నాలుగు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చునని, మృతుని వయస్సు 35 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉంటుందన్నారు. వీఆర్ఓ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కిషోర్ కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆచూకి తెలిసిన వారు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మహిళా సాధికారతకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది : బత్తుల

**-166.97 కోట్లు బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరు**

**- అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మహిళలకు సత్కారం**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించి మహిళా సాధికరతకు కట్టుబడి ఉందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డిఆర్డిఏ ఆధ్వర్యంలో కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్లో నియోజకవర్గస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు బత్తుల మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు అన్ని స్థానాల్లో సముచిత స్థానం కల్పించి, విద్యా ఉద్యోగ రాజకీయ వ్యాపార రంగాల్లో ముఖ్య భూమిక పోషించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. దేశ ప్రథమ పౌరురాల నుండి అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, త్వరలో 33% రిజర్వేషలలో భాగంగా ఈ సంఖ్య మరింత పెరగనుందన్నారు. రాజానగరం నియోజకవర్గంలో 1,058 మహిళ సంఘాల్లోని10,580 సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు కింద166.97 కోట్ల రూపాయలు మంజూరు చేసి వారి అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందన్నారు. నియోజకవర్గంలో మహిళలు ప్రకృతి వ్యవసాయంతో పాటు పలు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ప్రజలు వాటిని కొనుగోలు చేసి మహిళాసంఘ సభ్యులకు చేయూతనివ్వాలన్నారు. నియోజకవర్గంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలతో పాటు అధికార, రాజకీయ మహిళలను కూడా బత్తుల దంపతుల చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్ భాస్కర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, బిజెపి నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, అడపా సుధీర్, ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, ఎంపీపీ వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు, తాసిల్దార్ డి సుగుణ, ఏపీఎంలు ఎండి జిలాని, సూరమ్మ, సునీత, ఎన్డీఏ నాయకులు అడ్డాల శ్రీను, కర్రి లక్ష్మీసరోజ గణేష్, అడపా శ్రీను, బదిరెడ్డి దొర, ప్రవల్లిక, మహాలక్ష్మి, భవాని, డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని

## మహిళలను సన్మానించిన పలివెల వీరబాబు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండల కేంద్రము నందు గల సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న ఆదర్శవంతమైన పలువురు మహిళలను సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలవెల వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న మహిళలకి ఓ ప్రత్యేక రోజును కేటాయించారని అదే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని ఆయన అన్నారు. తల్లి మొదలు,చెల్లి,భార్య,గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలరని మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తున్నారని వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారని అన్నారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారని దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకమని ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజని అన్నారు. 1975,1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించిందని సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందని ఈ రోజున మహిళల హక్కులని కాపాడి,వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉందని లింగ సమానత్వాన్ని జరుపుకుంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి దేశవ్యాప్తంగా గౌరవిస్తున్నారని అన్నారు. సాంఘిక, రాజకీయ,సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం మని ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారని ఎక్కువగా ఊదారంగు(పర్పుల్),ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారని ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా,ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుందని ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారని తెలిపారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి,సంస్థ,సంఘానికి మాత్రమే పరిమితం కాదని ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటున్నారని మహిళలు అందించిన సేవలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ పలివెల వీరబాబు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పలివెల జ్యోతి,జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు కురుకూరి కృపమ్మ, ఆఫీస్ ఇన్చార్జి తవిటికి సునీత,మండల కమిటీ మెంబర్ కణిదల రాధ,కోడి వేణు,తామాడ నాగమణి,నంద మూరి చిట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో పర్యటించిన సివిల్ సర్వీసెస్

## ముస్సోరి డైరెక్టర్ శ్రీరామ్ తరణి కంటి



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు పక్కాగా అమలు చేయాలని సివిల్ సర్వీసెస్ ముస్సోరి డైరెక్టర్ శ్రీరామ్ తరణి కంటి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ పరిశీలనకు వచ్చిన శ్రీరామ్ తరణి కంటిని ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు ఏఎస్పి హేమంత్ , ఐటీడీఏ ఏపీవో జనరల్ డివిన్వి రమణ పుష్పగుచ్చాలతో మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. నూతన పోలవరం జిల్లాలో ఎన్ని మండలాలు ఉన్నది, ఎన్ని డివిజన్లో ఉన్నది, ఎన్ని గ్రామాలు ఉన్నది, ఈ జిల్లా విస్తరణ ఎంత ఉన్నది రోడ్డు మార్గాలు ఏవిధంగా ఉన్నది, ఈ జిల్లాలోని ఎంతమంది గిరిజనులు ఉన్నది, జిల్లాలోని పారిశుధ్య కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించుచున్నది అదేవిధంగా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేసింది అదేవిధంగా ఈ జిల్లాలో ఎన్ని పోలీస్ స్టేషన్లో ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ ప్రాంత గిరిజనులు ఏ ముఖ్యమైన పంటలు పండించుచున్నది ఆయన ఆరా తీశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన వారికి ఏ విధంగా అందజేయుచున్నది ఇరువురు చర్చించడం జరిగింది. అదేవిధంగా పోలవరం జల ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాప్ అదేవిధంగా పోలవరం జిల్లాకు సంబంధించిన మ్యాప్ ను డైరెక్టర్ వారు పరిశీలించడం జరిగింది. అనంతరం పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు ఏ విధంగా స్వీకరించుచున్నది ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏవో ఎర్రం శెట్టిరాజు, మేనేజర్ బి. రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి స్త్రీకి స్వయం ప్రతిపత్తి కల్పించడమే ఎన్డీఏ ధ్యేయం : నీరుకొండ



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** స్త్రీలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించి వారిని స్వయం ప్రతిపత్తి పై నిలిపేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. ఆదివారం ఆదిత్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మహిళలు తయారుచేసిన పలు ఉత్పత్తులను పరిశీలించి, వారిని అభినందిస్తూ వ్యాపారంగంలో మహిళలు మరింత ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టే లేదని, ప్రతి స్త్రీ పుట్టిన దగ్గర నుండి గిట్టేవరకు విభిన్న పాత్రలు పోషిస్తూ, తన సర్వసాన్ని కుటుంబ అభివృద్ధికే ధారపోస్తుందన్నారు. అటువంటి స్త్రీలను ఈరోజు గౌరవించుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్త్రీల సాధికారతకు ఎంతగానో కృషి చేస్తుందని విద్య, ఉద్యోగ, రాజకీయాల రంగాల 33శాతం రిజర్వేషన్ తో పాటు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, ఎందరికో ఉపాధి అవకాశం కల్పించడానికి అనేక రకాల ప్రోత్సాహాలు అందిస్తుందని మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, ఆర్డీవో ఎస్ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ సుగుణ, ఎంపీపీ వుల్లి సూరికుమారి బుజ్జిబాబు, ఎంపీడీవో అశోక్ కుమార్, ఎన్డీఏ నాయకులు, డ్వాక్రా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా

## మావుళ్ళమ్మ తల్లి వెండి కవచం ఊరేగింపు

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు - అడుగడుగునా హారతులు పట్టిన మహిళలు**




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం గ్రామ దేవత మావుళ్ళమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 10 లక్షలు రూపాయలు వ్యయంతో తయారు చేయించిన వెండి కవచం ప్రజల దర్శనార్థం, ఆదివారం నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బొబ్బిలంక గ్రామం నుంచి ప్రారంభమైన ఊరేగింపు జాలిముడి, కాటవరం, ఇనుగంటివారి పేట మునికూడలి, రాజంపేట, వెదుళ్లపల్లి, ముగ్గళ్ళ,రాపాక, రఘు దేవపురం, సీతానగరం మెయిన్ సెంటర్ మీదగా మావుళ్ళమ్మ అమ్మవారి అలయం వరకు ఘనంగా సాగింది. ఊరేగింపుకి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. దారి పొడుగునా భక్తులు పూల వర్షం కురిపించారు. ప్రతి గ్రామంలో కూడా మహిళలు హారతులు పట్టి, అమ్మవారి వెండి కవచాన్ని దర్శించుకున్నారు. ఊరేగింపు అనంతరం ఆలయంలో అమ్మవారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వెండి కవచాన్ని కంబాల శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా అలంకరించారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుని సత్కరించారు. ఈ సందర్బంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారికి వెండి కవచ కిరీటం ఎంతో అద్భుతంగా ఉందన్నారు. తయారు చేసిన శిల్పిని ఆయన అభినందించి, పది వేలు రూపాయలు బహుమానం అందించారు. అమ్మవారికి కవచం చేయించి, అలంకరించే అదృష్టం నాకు కలగటం ఆనందంగా ఉందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం, ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మండపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వత్స కళ్యాణ మండపంలో టౌన్ పోలీసులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు మండపేట టౌన్ సి ఐ సురేష్ అధ్యక్షత వహించారు. మండపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి కే వి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇమ్మిడిశెట్టి జ్యోతిర్మయి , డాక్టర్ లావణ్య మండపేట ప్రభుత్వ ఆసుపత్రి అసిస్టెంట్ సర్జన్ యు పూర్ణిమ , చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, కె. రామలక్ష్మిదేవి , సీనియర్ అసిస్టెంట్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ సూర్యలత, స్కూల్ అసిస్టెంట్ లు మండపేట మున్సిపాలిటి సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మండపేట సూర్య కన్వెన్షన్ ఫంక్షన్ లో డ్రాయింగ్, సేవ్ గర్ల్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహిళా విద్య, ఉపాధి, కుటుంబ వ్యవస్త లో మహిళా పాత్ర అనే అంశాలపై పోటీలు నిర్వహించగా, పోటీలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీటిలో డ్రాయింగ్ లో సీనియర్ విభాగంలో మొదటి మూడు బహుమతులు, జూనియర్ విభాగంలో మొదటి మూడు బహుమతులు, సబ్ జూనియర్ విభాగంలో మొదటి మూడు బహుమతులు, అలాగే వ్యాసరచన లో సీనియర్ విభాగంలో మొదటి మూడు బహుమతులు, జూనియర్ విభాగంలో మొదటి మూడు బహుమతులు అందజేశారు. వ్యాసరచన లో మొదటి మూడు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. వైద్య అధికారులు, టీచర్ చే మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఉమెన్ కానిస్టేబుల్ లకు మహిళా పోలీస్ లకు ప్రశంస పత్రాలను ఇచ్చారు. పలువురిని ఘనంగా సత్కరించారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
సోమవారం, 09 మార్చి 2026
www.viswamvoice.com



వైభవంగా ద్రాక్షారామం నూతన మార్కెట్ యార్డ్ కమిటీ

# ప్రమాణ స్వీకార మహోత్సవం

## అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉంది : మంత్రి వాసంశెట్టి సుభాష్

**ద్రాక్షారామం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2026-27 బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ.53 వేల కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.

**రైతులకు ఆర్థిక భరోసా - పలు పథకాలు**

రైతులకు సాగు ఖర్చులకు అవసరమైన ఆర్థిక సాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాల ద్వారా సహాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అన్నదాతలను పూర్తిగా గాలికి వదిలేశారని మంత్రి విమర్శించారు. రైతులకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మరో 15 ఏళ్లపాటు కూటమి పాలన సాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి అధినేతలు కోరుకుంటున్నారన్నారు. వారి అభీష్టం మేరకు కూటమి నాయకులు ఐక్యతతో ముందుకు సాగుతామన్నారు. ఏఎంసి నూతన చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ పార్టీ కోసం చేసిన తన కష్టాన్ని గుర్తించి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డ్



అభివృద్ధికి కృషి, అన్నదాతలకు అండగా నిలుస్తూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో పుంత రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చిన్న వయసు నుంచే నాయకత్వ లక్షణాలు అలవరచుకుని క్రమశిక్షణతో ఈ స్థాయికి ఎదిగిన రిశ్వంత్ రాయ్‌ను అభినందించారు. పార్టీ అధికారం లేని సమయంలో పార్టీకి అండగా ఉండి వెంట నడిచిన 'అక్కల'కు అధిష్టానం న్యాయం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆక్వా రంగానికి ప్రోత్సాహం, రైతులకు గిట్టుబాటు ధర, సాగునీటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నా రన్నారు. తెదేపా సీనియర్ నాయకులు మోకా ఆనంద సాగర్, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**

ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా రామచంద్రపురం శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏఎంసీ చైర్మన్‌గా అక్కల రిశ్వంత్ రాయ్, వైస్ చైర్మన్ గా దడాల నాగేశ్వరి నాగార్జున,పాలకమండలి సభ్యులుగా కేసనకుర్తి వెంకటేశ్వరరావు, ఖండవల్లి శ్రీనివాసరావు, వళ్ళు ద్రాక్షాయని అర్జున్ రావు, లక్ష్మీ భార్గవి రాఘవేంద్రరావు, సలాది పుష్పవతి, గుండారపు నాగమణి శ్రీనివాసరావు, మేడిశెట్టి విజయభాస్కర్, మేకల లక్ష్మి, గున్నం వినోద్ కుమార్, జగ్గంపూడి గనిరాజు, మరివాడ చిన కృష్ణయ్య, నారపురెడ్డి బలరాం, రెడ్డి శేషగిరిరావులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కూడుపూడి సత్తిబాబు, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకె అన్నపూర్ణ, రామచంద్రపురం నియోజక వర్గంలోని మండలాల తెదేపా, జనసేన, బిజెపి అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, పెద్ద ఎత్తున కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**భారీ ఊరేగింపు.. కదలి వచ్చిన కూటమి నాయకులు**

ప్రమాణ స్వీకారానికి ముందు మంత్రి వాసంశెట్టి సుభాష్ గృహం నుంచి భారీ ఊరేగింపుతో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు బయలుదేరారు. మంత్రి సుభాష్ తో పాటు, ఏంటి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డైరెక్టర్లు ను మేళతాళలతో.. అడుగడుగునా హారతులు పడుతూ.. పూలమాలలు వేస్తూ మెయిన్ రోడ్డు మీదుగా ద్రాక్షారామం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు తరలి రావడంతో రామచంద్రపురం,ద్రాక్షారామం లో ఒకటే సందడి నెలకొంది.

## పరిటాల శ్రీరామ్‌కు ఎమ్మెల్యే ఆనందరావు ఘన స్వాగతం



### మహానాడు కృషిని కొనియాడిన యువనేత

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ యువనేత పరిటాల శ్రీరామ్ అమలాపురం విచ్చేయగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అమలాపురం శాసనసభ్యుడు అయితాబత్తుల ఆనందరావు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా గత సంవత్సరం మే నెలలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి జనసమీకరణ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన ఆనందరావు పనితీరును పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా అభినందించారు. మహానాడు విజయవంతం కావడంలో ఆయన చూపిన నాయకత్వం, పార్టీ బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. పార్టీ అభివృద్ధి కోసం ఇలాంటి నాయకులు ముందుండి పనిచేయడం ఎంతో ప్రోత్సాహకరమని పేర్కొన్నారు. అనంతరం ఇద్దరు నాయకులు కలిసి అమలాపురంలోని ఎన్టీఆర్ మార్గం వద్ద ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ స్థాపకుడైన ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే నల్లవంతెన వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ వంటి ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, యువనాయకుడు కరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళా సాధికారతకు ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడు

### ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమలాపురంలోని సత్యనారాయణ గార్డెన్స్‌లో నిర్వహించిన వేడుకల్లో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల సాధికారతకు పునాది వేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి, మహిళల హక్కుల కోసం తన కేంద్ర మంత్రి పదవినే త్యాగం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహిళా సాధికారతకు మార్గదర్శకుడని అన్నారు. అలాగే తండ్రి ఆస్తిలో మహిళలకు సమాన వాటా కల్పించే చట్టాన్ని అమలు చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు మహిళల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. అలాంటి మహనీయుల ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యాలు కల్పించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం డీఆర్‌డీఏ, సెర్ప్, మెప్మా, సీడీపీఓ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కాట్రేనికోనలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాట్రేనికోన సర్పంచ్ మరియు సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు గంటి వెంకటసుధాకర్ స్వగృహంలో కాట్రేనికోన రామస్వామితోటలో మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వై ఎస్ ఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మరియు కాట్రేనికోన ఎంపిటిసి 2 మోకా చంద్రనాగారత్నం హాజరై మహిళలు అన్నిరంగాల్లో ముందుకు రావాలని కుటుంబవ్యవస్థను బలోపేతం చేస్తూ పిల్లలని చదువువైపు నడిపించాలని,స్కూల్ కి పంపాలని కోరారు.అనంతరం కార్యక్రమంలో కాట్రేనికోనమండల వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ, సమాజ ప్రగతికి మహిళలే ప్రగతిరథ చక్రాలు అని, ఆడవాళ్ళని ఇంటికి పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో ముందుకువెళ్లేందుకు పురుషులు ప్రోత్సహించాలని అన్నారు.కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ మహిళా దినోత్సవకార్యక్రమానికి హాజరైన ప్రతిఒక్కరికి అభివాదం తెలియచేస్తూ మహిళలు లేకపోతే ఈ ప్రపంచానికి వెలుగులు లేవని అలాంటి ఆడపిల్లలకు ప్రభుత్వాలు అండగా ఆర్థికభరోసా కల్పిస్తూ ఆదుకోవాలని అన్నారు.అనంతరం మహిళా దినోత్సవకార్యక్రమానికి మహిళలు అందరికి శుభాకాంక్షలు తెలియచేస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు ఆత్మీయ అలింగణాలుతో మనకు-మనమే అండగా ఉండాలి అంటూ మహిళలకు మోకా చంద్రనాగరత్నం ప్రతిఒక్కరికి చీరలు పంపిణిచేశారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిథిగా కాట్రేనికోన వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరావు,ముమ్మిడివరం మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ మందపాటి మహాలక్ష్మి,కాట్రేనికోన పంచాయతీ వార్డు మెంబెర్ నల్లా హరికిషోర్,బంటుమిల్లి నాయకులు నల్లా రాంబాబు,అయితాబత్తుల శ్రీనుబాబు,గిడ్డి సత్యనారాయణ,కాజా సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ రాహుల్ మీనా




**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రౌడీయిజం, గూండాయిజం అణచివేతకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు రౌడీ షీటర్ల ప్రస్తుత ప్రవర్తనను సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. పాత నేర చరిత్రను విస్మరించి సమాజంలో గౌరవప్రదమైన పౌరులుగా జీవించాలని హితవు పలికారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా లేదా పాత నేరాలను పునరావృతం చేసినా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర ప్రవృత్తిని వదిలి మంచి జీవనోపాధిని ఎంచుకుని కుటుంబాలతో ప్రశాంతంగా జీవించాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లాలో అసాంఘిక శక్తులకు, రౌడీయిజానికి తావులేదని, ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే వెనకాడకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కౌన్సిలింగ్ ద్వారా రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని రౌడీ షీటర్ల వ్యక్తిగత వివరాలు, వారి ప్రస్తుత వృత్తి వ్యాపారాలను ఆరా తీశారు.

## రాష్ట్రంలోనే తొలి మదర్ ఫీడింగ్ రూమ్

### అమలాపురం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో ప్రారంభం




**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలోనే ప్రప్రథమంగా అమలాపురం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభమైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోస్టల్ కార్యాలయాలకు వచ్చే చంటిపిల్లల తల్లుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాలు ఇచ్చే గదిని అమలాపురం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీకర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళా పోస్టల్ ఉద్యోగులను సూపరింటెండెంట్ శ్రీకర్ బాబు షీల్డ్స్ అందించి సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయంలో నిర్వహించిన పలు పోటీల్లో విజయం సాధించిన వారికి కూడా ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సూపరింటెండెంట్ శ్రీకర్ బాబు, పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆధార్ సేవలు, ఐపిపిబి (ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్), ఇన్సూరెన్స్ తదితర సేవలను ప్రజలు తెలుసుకుని ఎక్కువగా వినియోగించుకోవాలని కోరారు. మహిళలకు, ఆడపిల్లలకు సౌకర్యాలు కల్పించడం మరియు వారికి గౌరవం ఇవ్వడం విషయంలో పోస్టల్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నం రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ జయశంకర్ సూచనలు, ఆదేశాల మేరకు అమలాపురం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో మదర్ ఫీడింగ్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు శ్రీకర్ బాబు తెలిపారు. అలాగే 10 సంవత్సరాల లోపు ఆడపిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సుకన్య సమృద్ధి అకౌంట్ ఒక వరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అమలాపురం డివిజన్ వ్యాప్తంగా రేపు ప్రత్యేకంగా సుకన్య సమృద్ధి ఖాతాల డ్రైవ్ నిర్వహించి సాధ్యమైనంత ఎక్కువ ఆడపిల్లలకు ఖాతాలు ప్రారంభించాలని ఉద్యోగులకు సూచించారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మరియు రాజోలు హెడ్ పోస్టుమాస్టర్లు కుసుమకుమారి, రుక్మిణి, ఏఎస్పీ శ్రీధరం, పోస్టల్ ఇన్స్పెక్టర్లు, మహిళా పోస్టల్ ఉద్యోగులు మరియు ఇతర తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర

## సభను జయప్రదం చేయండి

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర సభను జయప్రదం చేయాలని అంబాజీపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. రేపటి రోజున (మంగళవారం) ఉదయం 10 గంటలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర, రచ్చబండ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి వస్తున్నారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సిడబ్ల్యుసి మెంబర్ గిడుగు రుద్రరాజు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.డి శీలం ఇతర కాంగ్రెస్ వస్తున్నారని తెలిపారు. సమావేశ స్థలం అమలాపురం రూరల్ మండలం బట్నవల్లి, వై జంక్షన్ వద్ద హోండా కార్ షోరూం ప్రక్కన గల గ్రౌండ్ లో జరుగును. ప్రతి ఒక్కరూ సభను జయప్రదం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను అభిమానులను తరలిరావాలి దొమ్మేటి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మాచవరపు శివన్నారాయణ, ములపర్తి మోహన రావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కొల్లు సరోజిని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెల్లి వెంకటరమణ, మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్, ఆదుర్తి నారాయణమూర్తి, మహమ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంఏ డైరెక్టర్‌గా నియమితులైన పత్తిదత్తుడుకు ఘన సన్మానం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ ధరణి రైతు సమాఖ్య నెలవారీ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఇటీవల డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఏటీఎంఏ) డైరెక్టర్‌గా నియమితులైన పత్తి దత్తుడు ను రైతు సమాఖ్య తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పత్తి దత్తుడు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్లపాటి కోటబాబు, నక్క భాస్కర్, దొమ్మేటి పరమేశ్వరరావు, నిట్టల సాయిరాం, శీలం మోహన్ రావు, మహీపాల తాతాజీ, వీరిన రాంబాబు, గాది సతీష్, అత్తిల మల్లేశ్వరరావు, కొలిచెట్టి ప్రసాద్, కొలిచెట్టి విజయ్, కె.వి.ఎస్.ఎన్. మూర్తి, పరస సత్తిబాబు, అత్తిల వెంకటేశ్వరరావు, నిట్టల సాయి ప్రసాద్ తదితర రైతు సంఘం నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేయించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ దేశంలోని మహిళలందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణించాలని, మహిళలు సంపూర్ణ సాధికారతతో, ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మహిళలకు చట్టసభల్లో అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన మహిళలకు పింఛన్లు మంజూరు చేయాలని, ప్రతి సంవత్సరం 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని, పారిశ్రామిక రంగంలో మహిళలకు 50 శాతం రాయితీ కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సృష్టికి మూలం స్త్రీ అని, అటువంటి స్త్రీ మూర్తిని గౌరవించుకోవటం మన ధర్మం అని, ఈ కూటమి ప్రభుత్వంలో మహిళలపై, మైనర్ బాలికలపై అత్యాచారాలు లైంగిక దాడులు జరగటం చాలా సిగ్గుచేటని, మహాత్మా గాంధీ చెప్పినట్లు అర్ధరాత్రి స్త్రీ ఒంటరిగా తిరిగినప్పుడే మన దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని తెలియజేశారు. స్త్రీలు గౌరవించుకోవడం మన ధర్మమని ఆ ధర్మాన్ని అందరూ పాటించినప్పుడే మహిళలకు రక్షణ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మి హైమావతి, బొమ్మి కృపావతి, బొమ్మి నరసమ్మ, వాసర్ల సత్యవతి, వాసర్ల నాగలక్ష్మి, బొమ్మి సుశీల, మందా సుందరి, బొమ్మి పార్వతి, బొమ్మి రమ్య, బొమ్మి లక్ష్మి, బొమ్మి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి అనంత కుమారి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మానవ సమాజానికి ఆద్యంతం ఆధారం మహిళ. ప్రేమకు ప్రతిరూపం, సహనానికి ప్రతీక, త్యాగానికి నిలువెత్తు నిదర్శనం మహిళ. కుటుంబాన్ని కాపాడుతూ, సమాజాన్ని ముందుకు నడిపిస్తూ ప్రతి రంగంలోనూ తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న సోదరీమణులందరికీ ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఒక సాధారణ గృహిణి నుండి దేశాధినేత స్థాయికి ఎదిగే వరకు మహిళలు పోషిస్తున్న పాత్ర అపూర్వం విద్య,వైద్యం,రాజకీయాలు వ్యాపారం, సేవా రంగం ఇలా ప్రతి విభాగంలో మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపిస్తూ సమాజ అభివృద్ధికి కీలక శక్తిగా నిలుస్తున్నారు. ప్రత్యేకంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న అవకాశాలు మహిళల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతున్నాయని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. బి.సి. కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా వెనుకబడిన తరగతుల మహిళల ఆర్థిక పురోగతికి, స్వయం ఉపాధికి, ఆత్మగౌరవానికి అండగా నిలవడం తనకు గర్వకారణమని రెడ్డి అనంత కుమారి తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడు కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ ప్రత్యేక సందర్భంగా మహిళలు తమలోని ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందించుకుని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రెడ్డి అనంత కుమారి ఆకాంక్షించారు. ప్రతి మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి విషయాన్ని రాజకీయంతో ముడి పెట్టడం జగ్గిరెడ్డికి పరిపాటి



### జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నింటా రాజకీయమే చిర్ల తీరు అభ్యంతరకరం వజ్రప్రహార్ ఆపరేషన్‌లో భాగంగా రావులపాలెంలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులతో వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమం తీసుకుని అందుకు సంబంధించి కార్డెన్ సెర్చ్ చేయడం, అందులో భాగంగా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో సోమసుందర రెడ్డి నగర్‌లో సెర్చింగ్ నిర్వహించారు కార్డెన్ సెర్చ్ సందర్భంగా ప్రత్యేకించి ఒక ప్రాంతం పేరు ఉటంకిస్తూ సోమ సుందర్ రెడ్డి పేరు ఉన్నది కనుక ఈ నగర్లో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లల్లో చొరబడి వాహనాలు తీసుకు వస్తున్నారంటూ మాజీ శాసనసభ్యుల మాట్లాడటం వజ్రపహార్ ఆపరేషన్ కార్యక్రమాన్ని అపహాస్యం చేయడమే పేరును, ప్రాంతాన్ని వివాదాస్పదం చేయడం జగ్గిరెడ్డి వ్యవహార శైలిని తెలియజేస్తుంది.ప్రతి విషయాన్ని రాజకీయంతో ముడి పెట్టడం ప్రాంతాలను, వ్యక్తులను వివాదాస్పదం చేయడం జగ్గిరెడ్డి గారికి పరిపాటిగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం గాని, న్యాయస్థానాలని ఆశ్రయించడం కానీ చేయకుండా ప్రతిదాన్ని వివాదం చేయడం పనిగా పెట్టుకున్నారు. రావులపాలెంలో కృష్ణదేవరాయలు వారి విగ్రహ ఏర్పాటు విషయంలో ఆయన వ్యవహరించిన తీరు మరవకముందే మరల సోమసుందర్ రెడ్డి నగర్‌లో హడావిడి చేయడం విస్తుగొలుపుతోంది ప్రతి విషయాన్ని రాజకీయం చేయడమే పనిగా పెట్టుకున్న చిర్ల జగ్గిరెడ్డి వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దామిశెట్టి సూర్యచంద్రరావు కుమార్తె ప్రశాంతి రామకృష్ణ వివాహ వేడుక సందర్భంగా ప్రశాంతి రామకృష్ణ లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆశీర్వదించారు. 5వ తేదీన జరిగిన వివాహ వేడుక సందర్భంగా ఆదివారం సూర్యచంద్రరావు స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఏఎంసి వైస్ చైర్మన్ కంఠం శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యా సంస్థల్లోకి ప్రవేశాలకు ఆహ్వానం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలోని అత్యంత వెనుకబడిన, అట్టడుగు వర్గాలకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉద్దేశించిన కీలకమైన విద్యా సంస్థలే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కె.జి.బి.వీ). రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టైపు 3 కె.జి.బి.వీలలో 100 శాతం ప్రవేశాల లక్ష్యాన్ని సాధించడం, అర్హులైన ప్రతి బాలికకు విద్యావకాశం కల్పించడం ఈ పాఠశాలల ప్రధాన ఉద్దేశ్యం. ఈ లక్ష్యంలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్క్యులర్ మెమో తేది 03-03-2026, ఆర్.సి.సంఖ్య ఎస్.ఎస్ -21021/125/2025-ఐఇడి ఉకెజిబివి-ఎస్.ఎస్.ఎ) ప్రకారం 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. 6 వ తరగతిలోనికి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అభ్యర్థుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఒక్కో తరగతిలో 40 మంది విద్యార్థినిలు మాత్రం అవకాశం కల్పించింది. ప్రవేశం కోరే విద్యార్థిని కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లోనైతే రూ. 1,20,000, అదే పట్టణ ప్రాంతాల్లోనైతే రూ. 1,44,000లకు మాత్రమే పరిమితమై ఉండాలని ప్రభుత్వం నిర్దేశించింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను 12 వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకూ అంతర్జాలంలో నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థినిలకు మార్చి 9 న అంతర్జాల ఆధారిత ప్రవేశ అర్హత పరీక్షను నిర్వహిస్తారు. పాఠశాల స్థాయి ఎంపిక జాబితా తయారీని మార్చి 6 న చేపడతారు. ఈ జాబితాలను 6 నుంచి 8 వ తేదీ వరకూ రాష్ట్ర స్థాయిలో పరిశీలిస్తారు.



13 నుంచి 17 తేదీ వరకూ ప్రవేశాల ధ్రువీకరణ చేపడతారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అర్హుల జాబితాను మాత్రం పెదవి తరగతి వార్షిక పరీక్షల ఫలితాల విడుదల అనంతరం ప్రకటిస్తారు. ఐతే ఈ మొత్తం ప్రక్రియ, ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వాన పత్రికా ప్రకటనను మాత్రం ఆయా విద్యా సంస్థల స్థాయిలో మార్చి 10 న విడుదల చేస్తారు. ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వాన పత్రికా ప్రకటనను 10 న విడుదల చేస్తామని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బీరా బాలామణి కుమారి "విశ్వం వాయిస్" ప్రశ్నకు బదులుగా చరవాణీలో సాయంత్రం 7.23 గంటలకు తెలిపారు.

# దేశాభివృద్ధి జరగాలంటే మహిళాభివృద్ధి జరగాలి

**విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం - సమాజ నిర్మాణంలో మహిళలది కీలక పాత్ర**
**పిటిఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లపు వేణు పిలుపు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమౌతుందని పేరేంట్స్ టీచర్స్ అండ్ స్టూడెంట్స్ యునైటెడ్ ఫెడరేషన్ (పిటిఎస్ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లపు వేణు (రాజా) పేర్కొన్నారు. మార్చి 8వ తేదీ ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పేరేంట్స్ టీచర్స్ అండ్ స్టూడెంట్స్ యునైటెడ్ ఫెడరేషన్ (పిటిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం పైన ఉన్న శ్రీ సర్వరాయ కళామందిర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా పిటిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు కొల్లపు వేణు (రాజా) మాట్లాడితూ మహిళా దినోత్సవం చరిత్ర 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైందని తెలిపారు . పరిశ్రమలలో పనిచేసే మహిళలు తక్కువ జీతాలు, ఎక్కువ పని గంటలతో బాధపడేవారని, అందువల్ల వారు తమ హక్కుల కోసం ఉద్యమాలు ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ ఉద్యమాలు మహిళల సమాన హక్కుల కోసం బలమైన స్వరం అయ్యాయని వివరించారు. ఈ పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని అన్నారు. మహిళల పరిస్థితిని మెరుగుపర్చేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇది మహిళా దినోత్సవానికి పునాది అయిందని అన్నారు. అప్పటినుండి ఐక్యరాజ్య సమితి మార్చి 8, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించడం జరిగినదని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో మహిళలది కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశాభివృద్ధి జరగాలంటే మహిళాభివృద్ధి తోనే సాధ్యపడుతుందని అన్నారు. పి టి ఎస్ ఎఫ్ స్టేట్ లీగల్ సెల్ సెక్రటరీ చిట్టూరి సంధ్యా చౌదరి మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగానూ, సామాజికంగానూ, వారి కాళ్ళ పై వారు నిలబడాలని పిలుపునిచ్చారు. మహిళా విభాగం అధ్యక్షురాలు నలబోతుల్లా భవాని శ్రీనివాస్ మాట్లాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని, ఇది మహిళల హక్కులు, సమానత్వం కోసం జరిగిన పోరాటాన్ని గుర్తు చేసే రోజు అని అన్నారు. మహిళలు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. పిటిఎస్ఎఫ్ స్టేట్ టీచర్స్ విభాగం అధ్యకురాలు డాక్టర్ ఉమా మన్నే మాట్లాడుతూ 1908లో అమెరికాలో మహిళా కార్మికులు తమ హక్కుల కోసం భారీ నిరసన చేపట్టారని, ఇది మహిళల హక్కుల ఉద్యమంలో ముఖ్యమైన సంఘటన అని అన్నారు. పిటిఎస్ఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు అని, వారు దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తారని తెలిపారు .విద్యావంతులైన మహిళలు కుటుంబం, సమాజాన్ని ముందుకు నడిపిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను పి.టి.ఎస్.ఎఫ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాడి నాగూరు, పిటిఎస్ఎఫ్ స్టేట్ ట్రెజరర్ షేక్ ఖరీమున్నీసా బేగం, డి. సునీత (సింగర్), అర్థాల కుమార్ బాబు, కనక దుర్గ (సింగర్), డా.పవన్, పి.పి, శర్మ, ఆనంద్ మాస్టారు, వారా ప్రభాకర్, చాపల కృష్ణ చైతన్య, కె.వై. రత్నం (శివ), పి. వనజ, ధనలక్ష్మి, షేక్ సఫికా (కుమారి), నల్లా శ్రీనివాసరావు చౌదరి, లక్ష్మణరావు మాష్టారు, రాజ్ కుమార్, లీలావతి, రామకృష్ణ బాబు యాదవ్, జి.సీతాదేవి, మీనాక్షి రెడ్డి, బి. సునీత, జానకీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రాధాన్యత ఇచ్చింది నందమూరి తారకరామారావు

**సాటి మహిళలను ఉన్నతిలోకి తీసుకురావాలి - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు వెన్నంటి నిలవాలి**
**మహిళా దినోత్సవంలో మాలే విజయలక్ష్మి పిలుపు - కప్పల వెలుగు, కుట్టు మిషన్ శిక్షణ టీచర్లకు సత్కారం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలో సాటి మహిళలను పైకి తీసుకురావడానికి మనవంతు ప్రయత్నం చేయాలని శ్రీ రాజరాజేశ్వరి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక 13వ వార్డు తాడితోట కమ్యూనిటీ హాలులో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలతో కల్సి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ అంటర్జాతీయ మహిళా దినోత్సవం ఎలా ఏర్పడింది, దాని ప్రాధాన్యత వివరించారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడు సంఘ సంస్కర్త వీరేశలింగం మహిళల అభ్యున్నతికి కృషి చేసారని విజలయలక్ష్మి గుర్తుచేశారు. అయితే మహిళలకు ప్రాధాన్యత కల్పించిన వ్యక్తి నందమూరి తారకరామారావు అని ఆమె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టి, బడుగు బలహీన వర్గాల మహిళలను పైకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని ఆమె అన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారని ఆమె అన్నారు. ఇలాంటి కుట్టు శిక్షణ కేంద్రాల ద్వారా మహిళలు తమకాళ్ళపై తాము నిలబడడానికి ఎంతగానో చేయూతనిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని మనం ఎల్లవేళలా వెన్నంటి ఉంటూ కృతజ్ఞత చాటుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగుకుమారిని, అలాగే కుట్టు శిక్షణ కేంద్రం టీచర్లు కిలపర్తి సూర్యకుమారి, అల్లూరి లక్ష్మి లను మహిళా దినోత్సవం సందర్భంగా మాలే విజయలక్ష్మి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కప్పల వెలుగు కుమారిమాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిని పూజించాలని, భార్యను ప్రేమించాలని, చెల్లిని దీవించాలని సమాజ పరంగా మహిళకు ఇచ్చిన గౌరవమని పేర్కొన్నారు. మహిళ ఉంటేనే సృష్టి అని, సృష్టి ఉంటేనే గమనమని ఆమె అన్నారు. దేనికైనా ఆడదే మూలమన్నారు. ఈసందర్భంగా ఆడదే ఆధారం పాటను ప్రస్తావించారు. ఆడదానిపై ఎన్నో పాటలు, ఎన్నో కథలు, అనేకమంది దేవతలుగా పూజలందుకుంటున్నారని, అందుకే సృష్టిలో మహిళ పూజనీయురాలని అన్నారు. కుట్టు శిక్షణ ఇస్తున్న టీచర్లను స్ఫూర్తిగా తీసుకుని , మీరు కూడా మరింతమందికి సూచనగా ఉండాలని వెలుగు కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోను ఈశ్వరి, కర్ణం లక్ష్మీ నాయుడు, సిహెచ్ ధనలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కిషోర్ మాక్వాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మట్టాడి వెంకటరమణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వాన్ ను బి.జె.పి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడి వెంకట రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరం పర్యటనలో ఉన్న చైర్మన్ ను కలిసి పలు అంశాలపై చర్చించారు. అనంతరం చైర్మన్ రమణ సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు తగరపుసురేష్ పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో ఇండియన్ బ్యాంక్ ఉద్యోగుల
# మహిళా దినోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు ఉద్యోగంతో పాటు కుటుంబ పనులు చేస్తూ ఎనలేని సేవలు అందిస్తున్నారని ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సంఘం రాజమండ్రి జోన్ జాయింట్ జనరల్ సెక్రటరీ ఎం.రామకోటిరెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వృద్ధులకు అల్పాహారాన్ని పంపిణీ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఇండియన్ బ్యాంకు ఉద్యోగినులను స్వర్ణాంధ్ర సేవా సంస్థ పక్షాన దుస్సాలులతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ మహిళలు కుటుంబ అభివృద్ధి తో పాటు సమాజ అభివృద్ధికి కీలకమైన భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ బ్యాంక్ ద్వారా విశేష సేవలందిస్తున్న మహిళా మణులను సత్కరించుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ప్రియదర్శిని, ఎం.మౌనిక, కే.శుభశ్రీ, కే.వరలక్ష్మి, భాస్కర్,బి.హేమలత, ప్రసాద్, వర్మ,గీతామాధురి, బాలనాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి పీఎంపీలచే
# ఘనంగా మహిళా దినోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మార్చి 8వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా మహిళల సాధి కారతను పురస్కరించు కుని అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించబడుతుందని ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ నిర్వాహకురాలు కంతా స్వాతి అన్నారు. స్థానిక దానవాయిపేట ఆర్ ఎస్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో కమ్యూనిటీ పారామెడిక్స్&ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథిగా హాజరైన కంతా స్వాతి మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించడంతో పాటు,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించేవిధంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దినోత్సవం ప్రేరణగా మహిళలకు అవకాశాలను కల్పించడం,మహిళల ఆరోగ్య పరిరక్షణ కు ఆరోగ్య శిబిరాలు,మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ అన్ని మంచి విజయాలను పొందుతారని అన్నారు. ఈ సందర్భంగా కంతా స్వాతి ను సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం మహిళా పీఎంపీ సభ్యులను కంతా స్వాతి చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి దేవానందం, మండల కార్యదర్శి మట్టా రమేష్, సరోజిని, శైలజ, రాజ్యలక్ష్మి, హీరా, కె దుర్గ, వి శ్రీదేవి, బి లక్ష్మీ, డి రత్నం, విజయ, మహాలక్ష్మి, జోషి ప్రియ తదితరులు హాజరయ్యారు.

## సృష్టికి మూలం మహిళ..
# మహిళా శక్తిని గౌరవిద్దాం

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సృష్టికి మూలం మహిళ మహిళా శక్తిని గౌరవిద్దాం అని ఇంటర్మీడియట్ విద్యా ఆర్.ఐ.ఓ. ఐ.శారద పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నేడు "అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ విద్యా ఆర్.ఐ.ఓ. ఐ.శారద, ప్రిన్సిపాల్ బోట్ల మేరీ సుజాత,ప్రిన్సిపాల్ బి. గీతాంజలి, రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సభ్యులు బి. పద్మావతిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ఏ దేశంలో మహిళలు గౌరవించబడతారో ఆ దేశం ఆర్థికంగా,రాజకీయం గా,సామాజికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రిన్సిపాల్ పి.త్రినాథ్ రాజా మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళా అని, మహిళా శక్తి అపారమైశీదనీ, సహనానికి నిలువుటద్దం మహిళా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.మురళి కృష్ణ, సెక్రటరీ ఏ. వెంకట రమణ, ప్రిన్సిపాల్ డి కృష్ణ కిషోర్, బి. ఏ.ఆర్. విశ్వనాథం, డి మోహన్, ఏ కళ్యాణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ.కే. శివరామకృష్ణ, బళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్షుడిగా చందాల బాబి**



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాజులూరు మండలం గొల్లపాలెం పిఎంపీ భవన్‌లో ఆదివారం నిర్వహించిన కాజులూరు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఇప్పటి వరకూ క్లబ్ అధ్యక్షుడిగా కొనసాగిన టీవీ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈఎన్నికల ప్రక్రియలో 20 మంది జర్నలిస్ట్ సోదరులు పాల్గొని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా చందాల వీరవెంకట సత్యనారాయణ(బాబి)(విశ్వం వాయిస్)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కార్యదర్శిగా చెల్లుబోయిన రాంబాబు(పల్లెజ్యోతి)ని, కోశాధికారిగా వరద వెంకటేశ్వరరావు(బాబీ)(మనసులో మాట) ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తుమ్మలపల్లి సత్తిబాబు(ఆంధ్రజ్యోతి), పాలిక వీరబాబుల్ని ఎన్నికున్నారు. సంయుక్త కార్యదర్శిలుగా నల్లమిల్లి బుజ్జిరెడ్డి(సాగర సాక్షి), బొక్కా రాజు(కోస్తా ఎన్ కౌంటర్)లను సభ్యులు ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా గెద్దాడ ప్రత్యూష(విశాలాంధ్ర), భూపతి రాజు బుచ్చిరాజు(స్కై విజన్), చొల్లంగి ఓంకార్(కలం కౌంటర్), గుబ్బల నాగేంద్ర కుమార్(సాక్ష్యం), కేజేఎస్ఆర్ ఆంజనేయులు(పల్నాటి సాక్షి)లను ఎన్నుకున్నారు. సంఘ సభ్యులుగా దునే అనిల్(వార్త), రాయుడు గోవిందరావు(అమరావతి), సీహెచ్ త్రిమూర్తులు (తూర్పు ఉదయం), గవర వెంకటరమణ(ప్రభ న్యూస్), గంధం రాంబాబు(నేటి బ్రహ్మాస్త్రం)లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కొత్తగా ఏర్పడిన కొత్త కార్యవర్గ ప్రతినిధులను సభ్యులు దుస్సాళువా, పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు అభినందించారు.

# జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ప్రెస్ క్లబ్ కృషి



**కాజులూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందాల బాబీ**

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం కృషి చేస్తుందని కాజులూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ వివి సత్యనారాయణ(బాబీ) పేర్కొన్నారు. కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల ఐక్యతే ధ్యేయంగా సభ్యులందరిని కలుపుకొని ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. పాత్రికేయులకు అవసరమైన శిక్షణ, సహాయ కార్యక్రమాలు, వృత్తిపరమైన మార్గదర్శక కార్యక్రమాలు క్లబ్ తరుపున నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా జరగడం సభ్యుల మధ్య ఉన్న ఐక్యతను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నూతన కార్యవర్గం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు టీవీ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన రాంబాబు, కోశాధికారి వరదా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పీవీవీ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్సులు బొక్కా రాజు, నల్లమిల్లి బుజ్జిరెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శివాలయం పునఃనిర్మాణానికి
# రూ.లక్ష విరాళం అందించిన కంబాల

**- అన్న సమారాధనకి 520కిలోల బియ్యం**



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ శిఖర ప్రతిష్టకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆలయ కమిటీసభ్యులకు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కంబాలకు ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు. కంబాల స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కంబాల అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని కొద్దిసేపు వడ్డన చేసి, అన్న సమారాధనకు 520 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కంబాలకు ఆలయ కమిటీసభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు,పెద్దాడ వెంకన్న దొర, నాగరమేష్ వీరాంజలి, చింతల కన్నారావు,నెల్లి శ్రీను,తుమ్మల బుజ్జి, వీరబాబు, బుల్లబ్బాయి, నండూరి దుర్గారావు, ఆలయ కమిటీసభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న
# టీడీపీ యువ నేత పెందుర్తి అభిరామ్

**ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రహారీ గోడ నిర్మాణానికి లక్షా పదివేల రూపాయల విరాళం**



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండల కేంద్రంలో కొలువైన గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ మావుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ మాస బహుళ పంచమి (ఆదివారం) నుండి బహుళ ఏకాదశి వరకు వారం రోజుల పాటు ఈ ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా రాజానగరం నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ ధర్మకర్త పెందుర్తి రామచంద్రరావు వారి మనవడైన అభిరామ్, ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రహారీ గోడ నిర్మాణానికి లక్షా పదివేల రూపాయల విరాళం ప్రకటించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం పుట్టింటి వారుగా గంటా వంశస్థులు, అత్తింటి వారుగా మట్ట వంశస్థులు వ్యవహరిస్తూ, గ్రామస్తుల సహకారంతో ఈ జాతరను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు.

# మహిళా సారధులకు ఘన సత్కారం





**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, ఇటీవల ఎక్సైజ్ ఎస్ ఐ గా ఎంపికైన సచివాలయం అడ్మిన్ హరిత, కౌన్సిలర్ లు కె స్వరాజ్య భవాని, చింతలపూడి దుర్గా, అమలదాసు లక్ష్మి, శిరంగు జ్యోతి, గుండు రామ తులసి, కొవ్వాడా బేబీ అప్పన్న బాబు, బొక్కా సరస్వతి, మొండి భవాని,ముక్కా మేరీ స్వరూప రాణి, జొన్నపల్లి విజయ లక్ష్మీ, నీలం దుర్గా లను ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, కమీషనర్ టీవీ రంగారావు, మెప్మా సి ఎం ఎం పి సుజాత లు సత్కరించారు. పట్టు చీర, గాజులు, శాలువా తో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డీ ఎస్ ప్రాజెక్ట్ అధికారి పూర్ణిమ, డ్వాక్రా మహిళలు, టిడిపి నాయకులు గుండు తాతరాజు, కాళ్ళకూరి శ్రీనివాస్, మండపేట పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సూరంపూడి వరలక్ష్మి మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం సీతానగరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బత్తుల రామకృష్ణ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారి దర్శన భాగ్యం కలిగినందుకు ఎంతో సంతోషకరమని అలాగే ఆ అమ్మవారి దీవెనలు సకల జనుల పైన ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.



## మహిళలకు అవకాశాలు కల్పిస్తే..
# ఎంతో ఆర్థికంగా ముందుకు సాగుతారు

**మహిళా సాధికారత నినాదం కాదు...ప్రతి మహిళ జీవితంలో ఆచరణ కావాలి**
**బాలిక విద్యతోనే సమాజ మార్పు - జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలకు అవకాశాలు కల్పిస్తే..ఎంతో ఆర్థికంగా ముందుకు సాగుతారు.. మహిళా సాధికారత అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాకుండా ప్రతి మహిళ జీవితంలో ఆచరణలో ఉండాల్సిన అంశమని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఇంకా కొన్నిచోట్ల మహిళలు వివిధ రకాల సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ విద్య, ఆత్మవిశ్వాసం మరియు ఆర్థిక స్వావలంబన ద్వారా వాటిని అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా బాలికా విద్య సామాజిక మార్పుకు నాంది అని పేర్కొన్నారు. ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబాలు అభివృద్ధి చెందితే సమాజం బలపడుతుందని, సమాజం బలపడితే దేశం ప్రగతి సాధిస్తుందని చెప్పారు. అందువల్ల ఆడపిల్లల పెళ్లి, బంగారం కోసం ఖర్చు చేసే డబ్బును వారి విద్య కోసం కేటాయిస్తే వారు అద్భుతాలు సృష్టించగలరని పేర్కొన్నారు. తన జీవితాన్ని కూడా ఉదాహరణగా ప్రస్తావిస్తూ మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఎంతో ముందుకు వెళ్తారని చెప్పారు. మహిళా సాధికారతకు డొక్కా సీతమ్మను ఒక గొప్ప ఉదాహరణగా కలెక్టర్ అభివర్ణించారు. కుల, మత విభేదాలు అధికంగా ఉన్న కాలంలో కూడా ఎటువంటి వివక్ష లేకుండా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి మానవత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. మహిళ తన జీవితానికి అవసరమైన లక్ష్యాలను స్వయంగా నిర్ణయించి వాటిని సాధించగల శక్తి వచ్చిన రోజునే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అటువంటి స్థితి వచ్చినప్పుడు మహిళా దినోత్సవం నిర్వహించాల్సిన అవసరం కూడా ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేడు ప్రతి రంగంలో మహిళలు తమ వంతు భాగస్వామ్యాన్ని సమర్థవంతంగా చాటుకుంటున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ పదవి నుంచి శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పారిశ్రామిక వేత్తలు, జిల్లా కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు, రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవుల వరకు మహిళలు తమదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. అలాంటి మహిళలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. తన ఎదుగు దలలో కూడా పలువురు మహిళల ప్రేరణ ఉందని, ముఖ్యంగా తన తల్లి, జీవిత భాగస్వామి, స్నేహితులు మరియు స్కూల్ సమయంలో మ్యాథ్స్ టీచర్ జయశ్రీ మేడమ్ ప్రోత్సాహం ఎంతో కీలకమని తెలిపారు. యూపీఎస్సీ పరీక్షలకు మ్యాథ్స్‌ను ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకోవడానికి ఆమె ఇచ్చిన ధైర్యమే కారణమని, నేడు ఐఏఎస్ అధికారిగా నిలవడానికి వారి ప్రేరణ ఎంతో తోడ్పడిందన్నారు. కలెక్టరేట్‌లో సెక్షన్ సూపరింటెండెంట్ల నుంచి సిబ్బంది వరకు అనేక మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని, వారి ప్రతిభ, పనితనం ఎంతో నమ్మకం కలిగించేలా ఉందని చెప్పారు. ఏ పని అప్పగించినా అర్ధరాత్రి అయినా స్పందిస్తూ బాధ్యతతో నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పట్ల ఉన్న వివక్ష భావన పూర్తిగా మారాల్సిన అవసరం ఉందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ సమాజ సమగ్రాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగితే ఆర్థిక స్వావలంబన పెరగడంతో పాటు కుటుంబం, సమాజం అభివృద్ధి కూడా వేగవంతమవుతుందని చెప్పారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నదని, పరిశ్రమల స్థాపనకు రుణ సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ సహాయం వంటి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చి పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల దశ నుంచే ఆడపిల్లల పట్ల గౌరవంగా ఎలా ప్రవర్తించాలో మగపిల్లలకు బోధించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. రూడా చైర్‌పర్సన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ మహిళా శక్తికి వందనాలు తెలియజేశారు. జిల్లాలో అత్యున్నత పరిపాలనా పదవిలో కలెక్టర్ కీర్తి చేకూరి ఉన్నారని, రాజకీయ రంగంలో పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి ఉన్నారని పేర్కొన్నారు. ఆధునిక ప్రజా జీవితంలో అధికారిక, రాజకీయ, పారిశ్రామిక రంగాలతో పాటు న్యాయ, పోలీసు తదితర రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఆడపిల్ల పుట్టిందంటే భారం అనే భావన ఉండేదని, నేడు ఆడపిల్ల భరోసా అనే స్థాయికి సమాజం చేరుకుందని చెప్పారు. బాలికల చదువుపై అవగాహన పెరగడంతో డ్రాప్ అవుట్లు తగ్గాయని పేర్కొన్నారు. మహిళల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, బాలురా బాలిక అనే వివక్ష భావనను సమాజం పూర్తిగా విడనాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళలు స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయగా, విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టి.శ్రీదేవి, మహిళా అధికారులు పి.భాగ్యవతి, బి.కె.ఎన్. జ్యోతి, నాతి బుజ్జి, వి.శాంతామణి, వి.పార్వతి, పి.వీణాదేవి, శైలజావల్లి, వి.వినూత్న తదితరులు పాల్గొన్నారు.

**చెక్కుల పంపిణీ:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజమహేంద్రవరం లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా భారీ స్థాయిలో రుణాల చెక్కులను పంపిణీ చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఇన్నిస్పేట బ్రాంచ్ ద్వారా బ్యాంక్ లింకేజ్,ఎల్ హెచ్ పి ,సి ఎస్ ఎస్, పి ఎం ఎస్ వి , స్విమ్స్ పథకాల కింద రూ.424,06,50,000 (నాలుగు వందల ఇరవై నాలుగు కోట్ల ఆరు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన రుణాల చెక్కులు స్వయం సహాయక సంఘ సభ్యులకు అందజేశారు. అలాగే డి.ఆర్.డి.ఎ - సెర్ప్ బ్యాంక్ లింకేజ్ మరియు స్త్రీనిధి పథకాల ద్వారా 75,650 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజమహేంద్రవరం మెయిన్ రోడ్ బ్రాంచ్ ద్వారా రూ.1,016,00,00,000 (ఒక వెయ్యి పదహారు కోట్ల రూపాయలు) రుణాల చెక్కులను పంపిణీ చేసి మహిళల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూర్చారు.

# బాలికల హాస్టల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- కూటమి ప్రభుత్వం బాలికలకు ఇస్తున్న ప్రోత్సాహంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి**
**- ముఖ్య అతిథిగా హాజరైన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మహిళా చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి**






**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మహిళా విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వాటిని వినియోగించుకొని విద్యార్థినిలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆంధ్ర,తెలంగాణ ) మహిళా చైర్ పర్సన్ , టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి విద్యార్థినిలకు సూచించారు.గోకవరం మండలం, వీర్లంక పల్లి గ్రామంలోని బాలికల వసతి గృహంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఖండవల్లి లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు మహిళల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. బాలికలు ఉన్నత విద్య అభ్యసించేందుకు ఫీజు రీఎంబెర్స్మెంట్ పథకం అమలు చేస్తున్నారని, అలాగే బుక్స్ స్టేషనరీ, కాస్మోటిక్స్, క్రీడా పరికరాలు అందించి విద్యార్థినిలను ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రోత్సహిస్తున్నారని వివరించారు. బాలికలు వీటిని వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపు ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ విద్యార్థుల చదువుకు ప్రతిబంధకంగా మారిందని దానిని నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 13 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగించకుండా నివారించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.హాస్టల్ విద్యార్థినిలు బాగా చదువుకొని మంచి మార్కులతో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఫిబ్రవరి 22వ తేదీన హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఆదర్శ కళానిలయం సంస్థ "స్వర్ణ నంది" అవార్డు తో సత్కరించారని తెలిపారు. ఇప్పటివరకు తనకు 11 అవార్డులు వచ్చాయని అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా డాక్టర్ ఖండవల్లి లక్ష్మిని , వార్డెన్ జోత్సన ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను డాక్టర్ కండవల్లి లక్ష్మీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోత్సన, విద్యార్థినిలు, హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్.టి రాజాపురంలో**

రాజానగరం మండలం ఎస్.టి రాజాపురంలో జిత్తుగా జోత్సన, రక్షణానందం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఖండవల్లి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాపల సత్యవతి, కిలాడి బేబీ, ఖండవల్లి బేబీ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర స్థాయి విస్తృత
# సమావేశాన్ని విజయవంతం చేయాలి

**వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ పిలుపు**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈనెల 11న కాకినాడ సూర్య కళా మందిర్ లో నిర్వహిస్తున్న వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్రంలోని ఎస్సీ విభాగం నేతలంతా విజయవంతం చేయాలని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ పిలుపునిచ్చారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసిపి కార్యాలయం లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు టిజేఆర్ సుధాకర్ బాబు రాష్ట్ర పార్టీ ఎసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు ఆధ్వర్యంలో ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ సమావేశం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు రాష్ట్ర కార్యదర్శులు సంయుక్త కార్యదర్శిల జిల్లాల ఎస్సీ విభాగం అధ్యక్షులు 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆయా ప్రాంతాల రీజనల్ కోఆర్డినేటర్స్ పాల్గొంటారని తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుంచి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు ఆయా జిల్లాల కి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ అధ్యక్షులు తరలి రావలసిందిగా రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్ కోరారు.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ చేపడుతున్న సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో ఎస్సీ విభాగం పోషిస్తున్న పాత్ర పై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దళితులు పై జరుగుతున్న దాడులు అక్రమ కేసులు అరెస్టులు తదితర అంశాలపై జిల్లా వారి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. భవిష్యత్ పోరాట కార్యచరణ పై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దళిత సమాజ అభ్యున్నతికి వైఎస్ జగన్ అమలు చేస్తున్న రాజకీయ ఆర్థిక సామాజిక సంస్కరణల ప్రభావం పై సమగ్ర చర్చ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. రాజధాని ప్రాంతంలో దళితులు ఎదుర్కొంటున్న భూమి ఉపాధి పునరావాస సమస్యలపై రాజకీయం చట్టపరమైన పోరాట వ్యూహంపై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణానికి వైఎస్ జగన్ చేసిన కృషి ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం దానిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

# శ్రీరంగపట్నం రామలింగేశ్వర స్వామి శిఖర ప్రతిష్ట మహోత్సవం

**ఆధ్యాత్మిక శోభతో పులకించిన గ్రామం - వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా శిఖర ప్రతిష్టాపన**
**ఆలయ పునర్నిర్మాణానికి లక్ష రూపాయల భారీ విరాళం ప్రకటించిన కంబాల శ్రీనివాసరావు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామంలో వెలసిన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ క్రతువులో భాగంగా ఆదివారం శిఖర ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన శిఖర ప్రతిష్టా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ధర్మ పరిరక్షణలో భాగంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం**

ఆలయ పునర్నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించిన కంబాల శ్రీనివాసరావు, దేవాలయాల అభివృద్ధి మన సంస్కృతికి మూలస్తంభాలని కొనియాడారు. హిందూ ధర్మ రక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ దేవాలయాల పునరుద్ధరణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తన వంతు సామాజిక బాధ్యతగా, ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం ?1,00,000 (అక్షరాలా లక్ష రూపాయలు) నగదును విరాళంగా ప్రకటించి, ఆ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆయన ఉదారతను చూసి గ్రామస్తులు మరియు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు కంబాల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించి, చిత్రపటంతో కూడిన జ్ఞాపికను బహూకరించారు.

**అన్న సమారాధనకు 520 కిలోల బియ్యం వితరణ, సేవలో తరించిన భక్తజనం**

శిఖర ప్రతిష్టను పురస్కరించుకుని గ్రామంలో వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు తన వంతుగా 520 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేసి, తన సేవా చాటుకున్నారు. భక్తులతో కలిసి స్వయంగా భోజనాల్లో పాల్గొన్న ఆయన, భక్తులకు ప్రసాదాన్ని వడ్డించి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగరమేష్, వీరాంజలి చింతల కన్నారావు, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, వీరబాబు, బుల్లబ్బాయి, నందూరి దుర్గారావులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పీఎంపి అసోసియేషన్ అధ్యక్షులు కోన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండపేట జవహర్ మున్సిపల్ హైస్కూల్ హెడ్ మాస్టార్ సర్వీస్ ఎక్స్ లెన్సీ అవార్డు గ్రహీత మల్లిపూడి ఇందిరను సత్కరించారు. కోన సత్యనారాయణ పియంపి సబ్యులు శాలువాతో సత్కరించారు. 60సంవత్సరాల అసోసియేషన్ సావినార్ అందజేశారు. కోన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టే తల్లి నుండి దేశ అభివృద్ధికి కృషి చేసే శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, వైద్యులు, పారిశ్రామిక వేత్తలు, ప్రజా ప్రతినిధులు వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.మహిళల సాధికారత, భద్రత, సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత గా పేర్కొన్నారు. మహిళలు మరింత శక్తివంతంగా ఎదిగి దేశ అభివృద్ధిలో మరింత భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఎంపి మండల ప్రదాన కార్యదర్శి యారవాడ రవికుమార్, కోశాధికారి వానపల్లి కనకరాజు, మారిశెట్టి సత్యనారాయణ, త్రిమూర్తులు, సతీష్, కాశీ, శ్రీనువాస్, పి.చౌదరి, గాలింకి నాగేశ్వరరావు, పొన్నాడ శ్రీను, జోగా సత్యనారాయణ, తదితర పీఎంపీలు, మహిళలు పాల్గొన్నారు.

# కర్రి పాపారాయుడుకు పొన్నాడ సతీష్ పరామర్శ



**మండపేట మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** సోదరి వియోగంతో బాధపడుతున్న రాష్ట్ర వైసిపి కార్యదర్శి రాజోలు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కర్రి పాపారాయుడు ను ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఆదివారం పరామర్శించారు. ఆర్తమురు మాజీ సర్పంచ్ పడాల భూలక్ష్మి ఇటీవల మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులను ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పరామర్శించారు. భూలక్ష్మి భర్త, కోళ్ల రైతు సంక్షేమ సంఘం నాయకులు, పౌల్ట్రీ పరిశ్రమ నాయకులు పడాల సుబ్బారెడ్డి, ఆమె సోదరులు వైసిపి రాష్ట్ర కార్యదర్శి , రాజోలు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కర్రీ పాపారాయుడు లను మాజి ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సి సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్, మండపేట జడ్పీటీసీ కురుపూడి భవాని రాంబాబు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



### మొన్నటివరకు తోప్ హీరోయిన్..
## ఇప్పుడు ఆఫర్స్ కోసం ఎదురుచూపులు

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ స్టార్స్ గా రాణించి..ఆ తర్వాత కనిపించకుండా మాయం అవుతున్నారు. తెలుగులో తోపు హీరోయిన్స్ గా పేరు తెచ్చుకున్న చాలా మంది ఇప్పుడు సినిమాలకు దూరం అయ్యారు. యంగ్ హీరోయిన్స్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఒక్క సినిమా హిట్ అయితే చాలు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. దాంతో సీనియర్ హీరోయిన్స్‌కు అవకాశాలు మాత్రం తగ్గిపోతున్నాయి. దాంతో కొంతమంది పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు. మరికొంతమంది ఇతర బిజినెస్ ల్లో రాణిస్తున్నారు. ఈ హీరోయిన్ కూడా టాలీవుడ్ లో తోపు హీరోయిన్ గా మెప్పించింది. ఇప్పుడు సినిమాలు లేక ఇలా సైలెంట్ అయ్యింది. తెలుగులో 18 సినిమాలు చేసింది ఈ అమ్మడు. కానీ వరుస ఫ్లాప్స్ తో ఇప్పుడు ఆఫర్స్ అందుకోలేకపోతుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు, తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో మంచి పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టిస్తుంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది.

## కన్నీళ్లు ఆగడం లేదు.. మాటలు రావడం లేదు.. తనూజ ఎమోషనల్ పోస్ట్..



కొన్నేళ్ల క్రితం ముద్ద మందారం సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది తనూజ పుట్టస్వామి. అప్పట్లో బుల్లితెరపై ఈ సీరియల్ సంచలనం సృష్టించింది. సీరియల్ ముగిసిన తర్వాత మళ్లీ మరో సీరియల్ చేయలేదు. చాలా కాలం మీడియాకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. ఇటీవల బిగ్ బాస్ షోతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. తనూజ పుట్టస్వామి.. తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ముద్దా మందారం సీరియల్ ద్వారా స్మాల్ స్క్రీన్ పై సందడి చేసింది. ఈ సీరియల్ ద్వారా అప్పట్లో విపరీతమైన ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. చాలా కాలం తర్వాత ఇటీవల బిగ్ బాస్ సీజన్ 9 షోతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. షో మొదటి నుంచి విన్నర్ ట్యాగ్ సొంతం చేసుకున్నఈ అమ్మడు.. చివరకు రన్నరప్ స్థానాన్ని దక్కించుకుంది. ఇదిలా ఉంటే.. బిగ్ బాస్ రియాల్టీ షో తర్వాత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా సంతోషం పట్టలేక కన్నీళ్లు పెట్టుకున్నట్లు తన ఇన్ స్టా పోస్టులో రాసుకొచ్చింది. ప్రస్తుతం తనూజ పుట్టస్వామి ఇన్ స్టా స్టోరీ నెట్టింట తెగ వైరలవుతుంది. తనను ఎంతగానో ఇష్టపడే ఓ మహిళా అభిమాని తనకోసం డైరీ రాసిందని.. దాన్ని చదువుతున్నానని చెప్పుకొచ్చింది. “నేను ఎంతో అదృష్టవంతురాలినో కదా. నాకు పుస్తకాలు చదవడమంటే ఇష్టం. కానీ ఈసారి నేను చాలా ప్రత్యేకమైన పుస్తకాన్ని చదువుతున్నాను. నా యోగక్షేమాలు కోరుకునే వ్యక్తి నా కోసం ప్రత్యేకంగా రాసిన డైరీ చదువుతున్నాను. నాకు మాటలు రావడం లేదు. నమ్ముతారో లేదో.. ఇది చదువుతూ ఉంటే నాకు కన్నీళ్లు ఆగడం లేదు. మనల్ని పూర్తిగా అర్థం చేసుకునేది మన ఫ్యామిలీ మాత్రమే. కానీ నా విషయంలో ఎంతో మంది అర్థం చేసుకున్నారు. అక్కున చేర్చుకున్నారు. నా కోసం ప్రార్థిస్తున్నారు. నా జీవితానికి ఇది చాలు” అంటూ ఎమోషనల్ పోస్ట్ చేసింది తనూజ.

సినీ వాయిస్ CINEMA

# బెంగుళూరులో ఎన్టీఆర్..
### రోడ్లపైకి భారీగా తరలొచ్చిన ఫ్యాన్స్..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మాస్ యాక్షన్ చిత్రాలతో అద్భుతమైన నటనతో కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా ఫాలోయింగ్ సొంతం చేసుకున్న తారక్.. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నారు. పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. బాలనటుడిగా తెరంగేట్రం చేసి ఇప్పుడు హీరోగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా తారక్ క్రేజ్ ఎక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా కర్ణాటకలో తారక్ ఉండే క్రేజ్ గురించి తెలిసిందే. మార్చి 8న ఎన్టీఆర్ ఓ ప్రముఖ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి బెంగుళూరు వెళ్లారు. తారక్ వస్తున్న విషయంలో తెలియడంతో ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున తారక్ ఫ్యాన్స్ చేరుకున్నారు. ఎన్టీఆర్ అన్నా.. ఎన్టీఆర్ అన్నా అంటూ ఆయన ప్రయాణిస్తున్న వాహనం వెనుక పరిగెత్తుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్ట్, బెంగుళూరు సెంటర్స్, ఆసుపత్రి ఇలా ఎక్కడ చూసినా సరే ఎన్టీఆర్ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున కనిపించారు. అభిమానుల ఉత్సహాన్ని గమనించిన ఎన్టీఆర్ వాహనం నుంచి బయటకు వచ్చి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. ఎన్టీఆర్ వాహనం నుంచి బయటకు రావడంతో అభిమానుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. ఇందుకు సంబంధించిన ఫోటోస్, వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. బెంగుళూరులో తారక్ క్రేజ్ గురించి నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం నెట్టింట వైరలవుతున్న వీడియోస్ చూస్తుంటే సింహాద్రి సినిమాలోని సీన్ గుర్తోస్తుంది. సింహాద్రి సినిమాలో సింగమలై అంటూ జనాలు పోటెత్తిన వాతావరణమే కనిపిస్తుంది. ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వెళ్లడంతో అక్కడ మహాదేవపుర, ఎలక్ట్రానిక్ సిటీ వైపు వెళ్లే రహదారులన్నీ పూర్తిగా స్తంభించిపోయాయి. దాదాపు 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి రోడ్డు క్లియరెన్స్ చేసేందుకు శ్రమించారు. ఇదిలా ఉంటే.. ఇక్కడ మరో స్పెషల్ మూమెంట్ అంటే తారక్ న్యూలుక్. కొన్నాళ్లుగా ఎన్టీఆర్ బయటకు రావడం లేదు. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా చిత్రీకరణలో బిజీగా ఉంటున్నారు. ఈ సినిమా కోసమే స్పెషల్ లుక్ మెయింటైన్ చేస్తున్నారు. అందుకే చాలా కాలంగా కెమెరాకు మీడియాకు దూరంగా ఉంటున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ నయా లుక్ సైతం ఆకట్టుకుంటుంది.

# కివీస్‌పై రికార్డ్ విజయం.. వరుసగా రెండోసారి విశ్వవిజేతగా భారత్

క్రీడా వాయిస్



సూర్యసేన సారథ్యంలోని భారత జట్టు టీ20 ప్రపంచకప్ 2026 విజేతగా నిలిచింది. దీంతో భారత జట్టు వరుసగా రెండోసారి పొట్టి ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. అలాగే, మూడవ సారి టీ20 ప్రపంచకప్‌ను సొంతం చేసుకున్న తొలి జట్టుగా రికార్డులను క్రియేట్ చేసింది. ప్రతి ఆశ, ప్రతి వాదన, ప్రతి కోరిక నిజమని నిరూపితమయ్యాయి. ప్రతి విమర్శ, ప్రతి ప్రశ్న, ప్రతి సందేహం పూర్తిగా పటాపంచలైపోయాయి. గత రెండేళ్లుగా పడ్డ కష్టం, మార్పులు, వ్యూహాలు చివరకు విజయ తీరానికి చేరుకున్నాయి. అవును, టీమ్ ఇండియా మొదటి నుంచి అందరూ ఆశించినట్లే అద్భుతం చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు టీ20 వరల్డ్ కప్ 2026లో తన టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకుంది. వరుసగా రెండోసారి ప్రపంచ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసి, రికార్డు స్థాయిలో మూడోసారి టైటిల్‌ను గెలుచుకుంది.

**పాత గాయాలను మాన్పిన విజయం..**

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో 19 నవంబర్ 2023న వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో ఎదురైన ఓటమి బాధ భారత అభిమానుల మదిలో ఇంకా అలాగే ఉంది. ఆదివారం మార్చి 8న, అదే మైదానంలో టీమ్ ఇండియా న్యూజిలాండ్‌తో తలపడుతున్నప్పుడు, మళ్ళీ మనసు విరుగుతుందేమో అన్న భయం అందరిలోనూ నెలకొంది. కానీ, భారత జట్టు ఆ గతాన్ని పూర్తిగా మర్చిపోయి, సరికొత్త ఆశయంతో మైదానంలోకి అడుగుపెట్టి చరిత్ర సృష్టించింది.

**పరుగుల సునామీ: సంజూ శాంసన్ వీరవిహారం..**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 20 ఓవర్లలో 255 పరుగులు చేసి రికార్డు సృష్టించింది. టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలోనే ఇదే అత్యధిక స్కోరు. ఈ భారీ స్కోరు సాధించడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించారు. వరుసగా మూడో అర్ధ సెంచరీ సాధించిన ఆయన 89 పరుగులు చేశారు. ఇషాన్ కిషన్ ఈ టోర్నీలో తన మూడో హాఫ్ సెంచరీని నమోదు చేయగా, అంతకుముందు తడబడిన అభిషేక్ 52 పరుగులతో తన ఫామ్‌ను నిరూపించుకున్నారు. చివర్లో శివమ్ దూబే కేవలం 8 బంతుల్లో 26 పరుగులు బాదారు. న్యూజిలాండ్ తరపున జేమ్స్ నీషమ్ 3 వికెట్లు పడగొట్టారు.

**బౌలర్ల విజృంభణ: కుప్పకూలిన కివీస్..**

సెమీఫైనల్‌లో భారత్ దాదాపు ఇదే స్కోరు చేసినప్పుడు, ఇంగ్లాండ్ 246 పరుగులు చేసి గట్టి పోటీ ఇచ్చింది. ఆ భయం ఈసారి కూడా వెంటాడింది, కానీ న్యూజిలాండ్ బ్యాటర్లు ఆ స్థాయిలో ఆడలేకపోయారు. అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా ఇందుకు ప్రధాన కారణం. వీరిద్దరూ కలిసి న్యూజిలాండ్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు.

**అక్షర్ పటేల్:** ఫిన్ అలెన్, గ్లెన్ ఫిలిప్స్‌లను స్వల్ప స్కోరుకే పెవిలియన్‌కు పంపారు.

**జస్ప్రీత్ బుమ్రా:** రచిన్ రవీంద్రను త్వరగా అవుట్ చేసి దెబ్బకొట్టాడు.

కేవలం 72 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ అక్కడే ఓటమిని దాదాపు ఖాయం చేసుకుంది. ఆ తర్వాత వారు ఏ దశలోనూ కోలుకోలేదు. చివర్లో బుమ్రా వరుసగా 3 వికెట్లు తీయడంతో న్యూజిలాండ్ 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది.

# వెల్ డన్ ఛాంపియన్స్.. చాలా గర్వంగా ఉంది..

అహ్మదాబాద్ వేదికగా టీమిండియా సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానుల నిరీక్షణకు తెరదించుతూ.. న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన మూడోసారి టీ20 ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ, భారత క్రికెటర్లపై ప్రశంసల జల్లు కురిపించారు. భారత క్రికెట్ జట్టు మరోసారి గర్జించింది.అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను చిత్తు చేస్తూ భారత్ మూడోసారి టీ20 ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో భారత్ కేవలం ట్రోఫీని గెలవడమే కాకుండా సొంత గడ్డపై టైటిల్ సాధించిన తొలి జట్టుగా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ చారిత్రాత్మక విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మూడోసారి విశ్వవిజేతగా నిలిచిన టీమిండియాను ఆయన ఆకాశానికెత్తారు. ఈ విజయం కేవలం క్రీడా విజయం మాత్రమే కాదని.. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని ప్రధాని కొనియాడారు.

**ఛాంపియన్లకు మోదీ అభినందనలు**

సోషల్ మీడియా వేదికగా స్పందించిన ప్రధాని మోదీ, భారత క్రికెటర్ల నైపుణ్యాన్ని అభినందించారు. “ఛాంపియన్స్.. మీ అద్భుతమైన నైపుణ్యం, దృఢ సంకల్పం దేశాన్ని గర్వపడేలా చేశాయి. ఈ విజయం ప్రతి భారతీయుడి హృదయాన్ని ఆనందంతో నింపింది. వెల్ డన్ టీమిండియా” అని ప్రధాని ట్వీట్ చేశారు.

**టీమిండియా గెలుపుపై ప్రధాని మోదీ ప్రశంసలు..**




**కేంద్ర మంత్రుల అభినందనలు**

ప్రధానితో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా జట్టు విజయాన్ని అభినందించారు. “ఎంత అద్భుతమైన విజయం.. ప్రపంచ ఛాంపియన్లకు సెల్యూట్.. మీ అసాధారణ ప్రదర్శన దేశానికి గర్వాన్ని తెచ్చిపెట్టింది” అని హోంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. మన క్రికెటర్లు తమ అద్భుత నైపుణ్యంతో దేశాన్ని ప్రపంచ స్థాయిలో గర్వపడేలా చేశారని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు.

**దంచికొట్టిన భారత్**

కాగా టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్, కివీస్ బౌలర్లను ఆరంభం నుంచే ఊచకోత కోసింది.అద్భుతమైన ఫామ్‌లో ఉన్న శాంసన్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టుకు భారీ స్కోరు అందించాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ వీరిద్దరూ మెరుపు అర్ధ సెంచరీలతో స్టేడియాన్ని హోరెత్తించారు. ఫలితంగా భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ లక్ష్యాన్ని న్యూజిలాండ్ ముందు ఉంచింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. జస్ప్రీత్ బుమ్రా: తన స్పెల్‌తో మాయ చేస్తూ 4 వికెట్లు పడగొట్టి కివీస్ వెన్నెముక విరిచాడు. అక్షర్ పటేల్: కీలక సమయంలో 3 వికెట్లు తీసి ప్రత్యర్థిని కోలుకోకుండా చేశాడు. న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com